STV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 64 | ఎడిటర్ : విక్రం కుమార్ | బుధవారం 17 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు.

# ఐఐఎంను ఇవ్వండి

## 200 ఎకరాల భూమి ఇస్తాం

- ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం
- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్ వినతి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:** కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన

మిగతా 2 లో

# ఉపాధి హామీ రద్దు

## పార్లమెంటు ముందుకు కొత్త చట్టం

- వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్
- బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్
- బిల్లుపై భగ్గుమన్న విపక్ష సభ్యులు.. పోడియం వద్ద నిరసన
- ప్రభుత్వ తీరును ఏకిపారేసిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక
- గాంధీ పేరు మార్చడంపై మండిపడ్డ శశిథరూర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా విపక్ష సభ్యుల వాకౌట్



4

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ఎంజీ నరేగా రద్దుపై పార్లమెంటులో తీవ్ర గందరగోళం చెలరేగింది. నరేగా రద్దును నిరసిస్తూ విపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. ఇది గాంధీని అవమానించడమేనని అన్నారు. నరేగా స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన 'వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రామ్ జీ) బిల్లు- 2025'ను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇది ఎంజీ నరేగా చట్టాన్ని బలహీనపర్చడమేనని దుయ్యబట్టారు.

మిగతా 4 లో

# గాంధీ అన్నా.. పేదలన్నా మోడీకి నచ్చదు

- ఉద్యోగాలు ఇవ్వకుండా.. ఉపాధి కూడా ఎత్తేస్తారా
- కేంద్రం తీరుపై మండిపడ్డ విపక్షనేత రాహుల్
- పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతామని వెల్లడి

4



# మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?



- ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా

03

# మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు

- గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది
- కామారెడ్డి జిల్లా బాధితులకు కేటీఆర్ పరామర్శ





03

# బ్రెజిల్‌లో తుఫాన్ బీభత్సం

- బలమైన గాలులకు కుప్పకూలిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ

04





సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు

# భారత పాస్‌పోర్టు

- హైదరాబాద్‌వాసిగా పేర్కొన్న పోలీసులు
- స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆస్ట్రేలియాలోనే నివాసం

04

# ఏపీకి తెలంగాణ షాక్




02

- పోలవరం ప్రాజెక్టుపై సుప్రీంలో పిటిషన్
- ప్రాజెక్టుపై స్టే విధించాలని విన్నపం

## వైద్యారోగ్య రంగంలో ప్రమాణాలకు

# పెద్దపీట



### ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిత లక్ష్యాల సాధన

**ప్రజల జీవన ప్రమాణాలు పెంచే యత్నం**

**వైద్యా ప్రముఖులతో చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్**

**అమరావతి :** వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన సూచనలను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాల ద్వారా అంతిమంగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య సమస్యల కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉందని అన్నారు. మంగళవారం సచివాలయంలో వైద్యారోగ్య రంగంలో

మిగతా 5 లో



విజయవాడలో కూల్చివేతలపై

# సీబీఐ విచారణ జరిపించాలి

**రూ.150 కోట్ల భూమి కోసమే పేదల ఇళ్లను కూల్చారని జగన్ ఆరోపణ**

**విజయవాడ :** విజయవాడ నగరంలోని జోజి నగర్ ప్రాంతంలో ఇళ్ల కూల్చివేశారంటూ వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కూల్చివేతలకు గురైన బాధితులను పరామర్శించి, వారికి సంఘీభావం తెలిపారు. సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగా, డిసెంబర్ 31 వరకు బాధితులకు

మిగతా 5 లో

# కొలిక్కిరాని ఫిరాయింపుల కేసు

- నిర్ణీత గడువు లేక సమస్యలు
- పార్టీల విన్యాసాలకు చెక్ పడాల్సిందే



2వ పేజీలో

తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు ఓ కొలిక్కి రాలేదు. ఈలోగా కేసును విచారించిన చీఫ్ జస్టిస్ గవాయ్ పదవీవిరమణ పొందారు. ఈ తీర్పు ..తద్వారా తీసుకునే నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయిన అనుకున్నారు. కానీ స్పీకర్ వద్ద పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం ఎటూ తేలడం లేదు. సుప్రీం ఇచ్చిన మూడు నెలల గడువు అయిపోయింది.

# పోలీసుల అదుపులో మావోయిస్టు అగ్రనేత బడే చొక్కారావు?

- మరో 15 మందిని పోలీసులు అదుపులోకి!

02



# జనవరి 3 నుంచి టెట్

పరీక్షల షెడ్యూల్ విడుదల

02





# ఏపీకి తెలంగాణ షాక్

**పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుపై సుప్రీంలో పిటిషన్**

**ప్రాజెక్టుపై స్టే విధించాలని విన్నపం**

**ఢిల్లీ, డిసెంబర్16:** పోలవరం – బనకచర్ల ( పోలవరం – నల్లమలసాగర్) ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బచావత్ ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించే ప్రయత్నం చేస్తున్నారంటూ పిటిషన్ దాఖలు చేసింది. ఆర్టికల్ 32 కింద కేంద్ర ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వంతో పాటు సంబంధిత సంస్థలపై రిట్ పిటిషన్ వేసింది. గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పు ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు ద్వారా కేవలం 80 టీఎంసీల నీటినే కృష్ణా నదికి మళ్లించేందుకు అనుమతి ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆ పిటిషన్‌లో పేర్కొంది. దీనికి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనంగా 200 నుంచి 300 టీఎంసీల నీటిని తరలించేందుకు పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతోందని పిటిషన్‌లో స్పష్టం చేసింది. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), గోదావరి నది నిర్వహణ మండలి, పర్యావరణ మంత్రిత్వశాఖల నుంచి అవసరమైన అనుమతులు లేకుండానే ప్రాజెక్టు పనులు చేపడుతున్నారని తెలంగాణ ఆరోపించింది. సీడబ్ల్యూసీ ఇన్–ప్రిన్సిపల్ అనుమతి లేకపోయినా డీపీఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం చట్ట విరుద్ధమని పిటిషన్‌లో వివరించింది. ఈ ప్రాజెక్టు అమలైతే తెలంగాణకు గోదావరి, కృష్ణా నదుల నుంచి రావాల్సిన నీటి వాటా తీవ్రంగా తగ్గిపోతుందని.. దాంతో సాగు, తాగునీటి అవసరాలు ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర ప్రజల మౌలిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని పేర్కొంది. అనుమతులు లేకుండా చేపడుతున్న డీపీఆర్ తయారీ, టెండర్ల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, పోలవరం–బనకచర్ల (పోలవరం–నల్లమలసాగర్) ప్రాజెక్టుపై స్టే విధించాలని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది.

# పోలీసుల అదుపులో మావోయిస్టు అగ్రనేత బడే చొక్కారావు?

**మరో 15 మందిని పోలీసులు అదుపులోకి!**

**మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ**



**హైదరాబాద్, డిసెంబర్ 16 :** మావోయిస్టు పార్టీకి మరో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. కొమురంభీం ఆసిఫాబాద్‌జిల్లాలోని సిర్పూర్(యూ)లో 15 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్టు చేసినట్లుగా సమాచారం. పట్టుబడిన వారిలో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి, ఉమ్మడి వరంగల్‌కు చెందిన బడే దామోదర్ అలియాస్ చొక్కారావు కూడా ఉన్నట్లుగా తెలుస్తుంది. పట్టుబడిన మావోయిస్టులలో 9మంది మహిళలు కాగా, ఆరుగురు పురుషులు ఉన్నారు. అదుపులోకి తీసుకున్న మావోయిస్టులను పోలీసులు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో 2026 మార్చి 31లోపు మావోయిస్టు రహిత భారత నిర్మాణం లక్ష్యంగా సాయుధ బలగాలతో, ఆధునిక టెక్నాలజీతో మావోయిస్టుల ఏరివేత కొనసాగిస్తుంది. ఈ క్రమంలో ఇప్పటికే పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు వదిలారు. దీనికి తోడుగా పలువురు కీలక నేతలు సహా వందలాది మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆ పార్టీకి చెందిన కీలక నేత బడే చొక్కారావు పోలీసులకు చిక్కడం మరో ఎదురు దెబ్బగా పరిగణిస్తున్నారు.

# జనవరి 3 నుంచి టెట్ పరీక్షలు



**హైదరాబాద్, డిసెంబర్ 16:** తెలంగాణ రాష్ట్ర టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ జనవరి –2026 పరీక్షల షెడ్యూల్‌ను సంబంధిత అధికారులు విడుదల చేశారు. ఈ పరీక్షలు జనవరి 3 నుంచి జనవరి 20 వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మెం–త్తం 9 రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో ప్రతి రోజూ రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు. సెషన్–ఎ పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి 11.30 గంటల వరకు కొనసాగుతుంది. సెషన్–ఎఎ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

# ఇంటర్ పరీక్షలో స్వల్ప మార్పు

**మార్చి 3 నాటి పరీక్ష 4కు వాయిదా**

**హైదరాబాద్, డిసెంబర్ 16:** తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. మార్చి 3న జరగాల్సిన ఇంటర్ సెకండియర్ మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలను మరుసటి రోజు అంటే మార్చి 4న నిర్వహించనున్నట్లు తెలిపింది. మార్చి 3న హోలీ పండగ ఉండటంతో పరీక్షల తేదీలో మార్పు చేసినట్లు వెల్లడించింది. మిగతా పరీక్షలు యథాతథంగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది.

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య



అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# కొత్త సర్పంచులు గ్రామాభివృద్ధిలో దూకాలి

- **సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**ఖమ్మం, డిసెంబర్ 16:** కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీ పడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.



# 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం

**పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి**

హైదరాబాద్, డిసెంబర్ 16: తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటివరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంది. గ్రామాలకు పూర్తి స్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించాం అని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రుల నాయకత్వంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రామస్థాయిలో సత్తా చాటిందన్నారు. సమ్మక్క–సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ సహించదు. రాళ్లు కాదు.. రాతి శిలలపై చెక్కిన చరిత్రే ఆదివాసీ అస్థిత్వానికి నిదర్శనం. ఇళ్ల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నరలో కొన్ని వేల ఇళ్లు ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్–1, గ్రూప్–2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారింది. తాడ్వాయి ప్రాంతంలో ఆదివాసీ మహిళ గెలిస్తే భూములు లాగేసుకుంటారని ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం నీచమైన రాజకీయం. మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు.



# కొలిక్కిరాని ఫిరాయింపుల కేసు

**నిర్ణీత గడువు లేకపోవడంతోనే సమస్యలు**

**పార్టీల విన్యాసాలకు చెక్ పడాల్సిందే**



**హైదరాబాద్, డిసెంబర్ 16:** తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు ఓ కొలిక్కి రాలేదు. ఈలోగా కేసును విచారించిన చీఫ్ జస్టిస్ గవాయ్ పదవీవిరమణ పొందారు. ఈ తీర్పు ..తద్వారా తీసుకునే నిర్ణయం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయిన అనుకున్నారు. కానీ స్పీకర్ వద్ద పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం ఎటూ తేలడం లేదు. సుప్రీం ఇచ్చిన మూడు నెలల గడువు అయిపోయింది. స్పీకర్ మరికొంత సమయం కోరారు. ఇప్పుడు దీనిపై ఏదైనా నిర్ణయం తీసుకుంటారా అన్న ఉత్కంఠ నెలకొంది. ఏదేని సభ్యుడు పార్టీ ఫిరాయించాడని భావిస్తే, ఆ సభ్యుడి మిగతా కాలానికి సభ్యత్వం రద్దుచేసే అధికారం రాజ్యాంగం స్పీకర్‌కు ప్రసాదించింది. పార్టీ ఫిరాయింపు అనర్హత పిటిషన్ స్పీకర్ ముందు పెండింగ్‌లో ఉన్న సమయంలో, సభ్యుడు స్వయంగా సభ్యత్వానికి రాజీనామా కూడా సమర్పించవచ్చు. ఈ రెండు సందర్భాల్లోనూ ఆ సభ్యుడు తిరిగి జరుగబోయే ఉప ఎన్నికలో లేదా సాధారణ ఎన్నికల్లో తనకు నచ్చిన రాజకీయ పార్టీ సభ్యుడిగా పోటీ చేయవచ్చు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పార్టీ మారిన సభ్యుడి సభ్యత్వ రద్దుకు మాత్రమే పరిమితమైంది. సభ్యత్వ రద్దు కాకుండా ఇతర చట్టపరమైన చర్యల గురించి ఎలాంటి ప్రస్తావన లేకుండటంతో పార్టీలు మారేవారు దానిని తమకనుకూలంగా మార్చుకుంటున్నారు.దీనికి భిన్నంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్లు, 8 నుంచి 10లో ప్రస్తావించిన నేరాలకు సంబంధించి శిక్షకు గురికాబడిన సభ్యుడు, 3 నుంచి 6 ఏండ్ల పాటు చట్టసభలకు పోటీ చేయడానికి అనర్హుడు. అయితే, ఈ అనర్హతను రద్దుచేసే లేదా కాలవ్యవధిని తగ్గించే అధికారం కేంద్ర ఎలక్షన్ కమిషన్‌కు ఆ చట్టం కట్టబెట్టింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద స్పీకర్ ముందు దాఖలైన ఫిర్యాదుల్లో తీర్పు తమకు వ్యతిరేకంగా వస్తుందని భావించి నాటి ఏపీ శాసనసభలోని ఆరుగురు సభ్యులు ముందుగానే తమ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దానితో అప్పటి స్పీకర్ వారి రాజీనామాలను ఆమోదిస్తూ ఎటువంటి తీర్పు ప్రకటించకుండా ఫిర్యాదులను మూసివేశారు. రాజీనామాలు ఆమోదించినా, భారత రాజ్యాంగంలో తదుపరి తీసుకోవలసిన శిక్షా నిబంధనల గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. దీంతో మరే విధమైన చర్యలు తీసుకోకుండా అనర్హత వేటు ఫిర్యాదులను మూసివేయవలసి వచ్చిందని స్పీకర్ ప్రకటించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలో ఏ విధంగానైతే కొన్నేండ్ల పాటు పోటీ చేయడానికి అనర్హత వేటు కల్పించబడిందో అదేవిధంగా లక్షల ఓటర్ల అభీష్టం మేరకు ఒక పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడి ఆ పార్టీకి రాజీనామా చేయ కుండా వేరొక రాజకీయ పార్టీలోకి ఫిరాయిస్తే ఆ సభ్యుడి సభ్యత్వం రద్దు చేయాలి. అంతేకాదు తిరిగి చట్టసభలకు పోటీ చేయడానికి అనర్హుడిగా ప్రకటించే హక్కును స్పీకర్‌కు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేయాలి. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదును స్పీకర్ పరిష్కరించే కాలవ్యవధి కూడా రాజ్యాంగ సవరణ ద్వారా గడువు విధించాలి. అప్పుడే ఈ ఫిరాయింపుదారుల కట్టడి చేసినట్టవుతుంది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారు. వారి వ్యవహారం గత ఏడాదిన్నరగా ఎటూ తేలడం లేదు. సుప్రీం తీర్పు ఇచ్చినా కర్ర విరగకుండా..పాము చావకుండా అన్న రీతిలో సాగింది,. చట్ట సభలకు ఎన్నికైన వారు పార్టీలు మారే సందర్భంలో ఖచ్చితమైన నిబంధనలు ఉంటే తప్ప సభ్యుల్లో జవాబుదారీతనం పెరగదు. అధికారంలో ఉన్న పార్టీకి ప్రతిపక్ష పార్టీ సభ్యులను ప్రలోభపరిచే అవకాశం రాదు. అలాగే ప్రతిపక్ష పార్టీతో చేతులు కలిపి అధికార పక్ష పార్టీని అస్థిరపరచే కుట్రలకు అడ్డుకట్ట పడుతుంది. ఒకవేళ తాను ఎన్నుకోబడిన పార్టీ విధానాలు నచ్చకపోతే సభ్యుడు పార్టీకి రాజీనామా చేయాలి తప్ప పార్టీ మారడం ద్వారా ఓటర్ల తీర్పును కాలరాయరాదు. రాజకీయాల్లో సంస్కరణలు వస్తేనే ఇవన్నీ పరిష్కారం అవుతాయి. అందుకు రాజకీయ పార్టీలు సిద్దంగా లేవు. ప్రజలే ఈ డిమాండ్లను పార్టీల ముందుంచాలి. చర్చించడం ద్వారా చైతన్యం తేవాలి.

# మౌనం వహిస్తే ప్రతిదాడులు తప్పవు

- గ్రామాల్లో కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోంది
- కామారెడ్డి జిల్లా బాధితులకు కేటీఆర్ పరామర్శ





**హైదరాబాద్, డిసెంబర్ 16:** గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదన్నారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోకపోతే తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా సోమార్‌పేట్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల బాలరాజు, అతని భార్య గంజి భారతిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు ఇష్టమొచ్చినట్టు దాడులకు తెగబడుతుంటే.. పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందన్నారు. ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న అత్యంత దారుణంగా ఉందన్నారు. డీజీపీ స్థాయి నుంచి కిందిస్థాయి పోలీస్ అధికారుల వరకు అందరికీ గుర్తు చేస్తున్నా.. మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే. రేవంత్ ఇంట్లో సొమ్ముతోనే, కాంగ్రెస్ సొమ్ముతోనే కాదు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదని హెచ్చరించారు. భారతి, బాలరాజులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసులు నమోదుచేయాలన్నారు. ఆస్పత్రి పాలైన వారి కుటుంబాని ఆర్థిక సహాయం, నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండేండ్లుగా బీఆర్ఎస్ కార్యకర్తకలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడు తున్నారని చెప్పారు. సూర్యాపేట, నల్లగొండలో బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి చేసి మూత్రం తాగించారన్నారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కార్యకర్త మల్లయ్య యాదవ్‌ను కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు, ఇంకో బీసీ సోదరుడి భార్య నామినేషన్ వేస్తే, అతడిని కిడ్నాప్ చేసి కోమటిరెడ్డి అనుచరులు చిత్ర హింసలు పెట్టారన్నారు. ఇన్ని అరాచకాలు జరిగినా పోలీసులు ఇప్పటికీ కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ గుర్తుపెట్టుకుంటున్నామని, పోలీసులు డ్యూటీ సరిగ్గా చేయకపోతే తామే డ్యూటీ చేస్తామన్నారు. దాడికి ప్రతిదాడి అనే పరిస్థితే వస్తే తాము కూడా తిరగబడతామన్నారు. కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్ర గాయాల పాలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భారతి, బాలరాజ్ కుటుంబానికి, ఇతర కార్యకర్తలకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను పార్టీనే భరిస్తుందని చెప్పారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని.. దాడికి తెగబడ్డ కాంగ్రెస్ గూండాలను వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు. అవసరమైతే డీజీపీ, ఎస్పీ కార్యాలయాల ముట్టడికైనా పిలుపునిస్తామన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పారు. సీఎం తన భాషతో కార్యకర్తలను రెచ్చగొట్టడం మానుకోవాలని, జరగబోయే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

# సంక్రాంతి నాటికి మరికొన్ని పరిశ్రమలు

- ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎంప్లాయిమెంట్ హబ్‌గా మారనున్న మెగా ఫుడ్ పార్క్
- ఫుడ్ పార్క్ పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి మంత్రి తుమ్మల సమీక్ష
- మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం




**హైదరాబాద్, డిసెంబర్ 16 :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగంలో గేమ్‌చేంజర్‌గా బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ మారనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం సచివాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ పురోగతిపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్‌ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి, సంక్రాంతి నాటికి మరికొన్ని పరిశ్రమలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఫుడ్ పార్క్‌లో మౌలిక సదుపాయాల కల్పన వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

### 2016లో శంకుస్థాపన - తొమ్మిదేళ్లపాటు నిలిచిపోయిన పనులు

బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్‌కు 2016 ఫిబ్రవరి 5న అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పునాదులు వేశారు. ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పీఎంకేఎస్‌వై పథకం కింద సత్తుపల్లి మండలం బుగ్గపాడులో 60 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫుడ్ పార్క్‌కు రూపకల్పన జరిగింది. అయితే గత ప్రభుత్వ హయాంలో తొమ్మిదేళ్లు గడిచినా ఫుడ్ పార్క్ పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించలేకపోయింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా దృష్టి సారించడంతో ఫుడ్ పార్క్ పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి రెండు దఫాలు సమీక్షలు నిర్వహించారు.

### రూ.615 కోట్ల ఆక్వా ప్రాజెక్ట్

ప్రస్తుతం ఫుడ్ పార్క్‌లో కోర్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ), రెండు ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు (పీపీసీలు) పూర్తయ్యాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.109 కోట్లు కాగా, ఇందులో కేంద్ర ఆహార ప్రాసెసింగ్ శాఖ నుంచి రూ.28 కోట్ల గ్రాంట్ లభించింది. 26 ఎకరాల్లో 26 ప్లాట్లను పలు పరిశ్రమలకు కేటాయించారు. గోర్లాస్ గ్రీన్ ఫార్మ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇన్ఫినిటీ ఇండస్ట్రీస్‌కు ఇప్పటికే ప్లాట్లు కేటాయించగా, తాజాగా దీపక్ నెక్స్ జెన్ ఆక్వా ప్రాజెక్ట్‌కు స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రూ.615 కోట్ల పెట్టుబడులతో సుమారు 3,200 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

### వ్యూహాత్మక లొకేషన్‌లో మంత్రి తుమ్మల ముద్ర

రోడ్, రైల్వే, పోర్ట్ కనెక్టివిటీ ఉండేలా వ్యూహాత్మక లొకేషన్‌లో బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్‌ను రూపకల్పన చేసిన ఘనత మంత్రి తుమ్మలకే దక్కుతుంది. 150 కిలోమీటర్ల పరిధిలో వ్యవసాయ, ఉద్యాన, ఆక్వా, పౌల్ట్రీ వనరులు లభ్యత ఉండటంతో సత్తుపల్లి%-%బుగ్గపాడు ప్రాంతాన్ని ఎంపిక చేశారు. జాతీయ రహదారులు, రైల్వే నెట్‌వర్క్, అంతర్జాతీయ విమానాశ్రయాలు, సముద్ర ఓడరేవులకు సమీపంలో ఉండటం ఫుడ్ పార్క్‌కు అదనపు బలంగా మారింది.

### వ్యవసాయ-ఉద్యాన-ఆక్వా రంగాలకు కీలకం

పొలం నుంచి మార్కెట్ వరకు రైతు ఉత్పత్తులకు విలువ జోడించేలా అగ్రి, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపన లక్ష్యంగా ఈ ఫుడ్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తుమ్మల తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు ఉద్యాన పంటలకు విలువ ఆధారిత మార్కెట్‌ను పెంచే దిశగా ఇది కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎంప్లాయిమెంట్ హబ్‌గా మారనుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్ ఐఏఎస్, టీజీఐఐసీ వైస్ చైర్మన్ అండ్ ఎండీ శశాంక ఐఏఎస్, కమిషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ డైరెక్టర్ సుష్మ, టీజీఐఐసీ ఈడీ పవన్ కుమార్, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సభ్యులు శ్రీరామ్, ఆర్లిన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి త్వరలో ఇందిరమ్మ ఇళ్లు

### త్వరలో 2200 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ: మంత్రి కొండా సురేఖ



**వరంగల్, డిసెంబర్ 16 :** అర్హులైన నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ స్పష్టం చేశారు. మంగళవారం వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని 32, 41 డివిజన్లలో రూ.4 కోట్ల 10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రెయిన్‌లు, సైడ్‌వాల్‌లు, బాక్స్ డ్రెయిన్‌ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి వరంగల్‌ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ), సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం (ఐడీఓసీ), ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ల ప్రారంభోత్సవాలకు ముఖ్యమంత్రిని ఆహ్వానిస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను మంజూరు చేయించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేటర్లు, డీఆర్వో విజయలక్ష్మి, ఇంజినీరింగ్ అధికారులు, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.




# మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

### ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి ● కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:** తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపతేంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారన్గ÷ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు. వారెవరో చెబితే వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాని మోదీ మీటింగ్‌లో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని మాత్రమే చెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీని మరింతగా బలోపేతం చేయాలని మోదీ కోరారని అన్నారు. దక్షిణాది నుంచి ఇప్పటివరకు ఇద్దరు ఉపరాష్ట్రపతులు అయ్యారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ప్రధాని మోదీపై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు సరికాదని అన్నారు. ఆయన అనైతికంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ స్థాయిని తగ్గించేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. రాహుల్‌గాంధీ విపక్ష నేతగా ఉండటం దురదృష్టకరమని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# బీఆర్ఎస్ సమావేశం వాయిదా

### వెల్లడించిన పార్టీ నేత హరీష్ రావు



**హైదరాబాద్, డిసెంబర్ 16:** ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు. కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.

# సింగరేణి కొత్త సీఎండీగా ఐఏఎస్ కృష్ణభాస్కర్



**హైదరాబాద్, డిసెంబర్16:** సింగరేణి ఇన్‌చార్జి సీఎండిగా ఐఏఎస్ అధికారి కృష్ణభాస్కర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుత సీఎండీ ఎన్.బలరామ్ డిప్యూటేషన్ పూర్తి కావడంతో ఆయన కేంద్ర సర్వీసులోకి వెళ్లారు. దీంతో ఆయన స్థానంలో కృష్ణభాస్కర్‌ను ఇన్ చార్జి సీఎండీగా ప్రభుత్వం నియమించింది. కేంద్ర రెవెన్యూ సర్వీసుల నుంచి డిప్యూటేషన్‌పై తెలంగాణకు వచ్చిన బలరామ్.. సింగరేణిలో సంచాలకుడిగా ఇన్ చార్జి సీఎండీగా ఆరేళ్లపాటు పని చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చిన అధికారులకు డిప్యూటేషన్ గడువు సాధారణంగా ఐదేళ్లే ఉంటుంది. అంతకు మించి ఏడాది అదనంగా ఉన్నందున మరోసారి బలరామ్ గడువు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరలేదు. ఆయన స్థానంలో తెలంగాణకు చెందిన సీనియర్ ఐఏఎస్ లేదా ఐపీఎస్ అధికారిని రెగ్యులర్ సీఎండీని నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో చర్చ జరిగింది. కానీ ప్రభుత్వం మాత్రం రెగ్యులర్ సీఎండీని కాకుండా ఇన్ చార్జి సీఎండీని నియమించింది.

# ఉపాధి హామీ రద్దు..





- పార్లమెంటు ముందుకు కొత్త చట్టం
- వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్
- బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్
- బిల్లుపై భగ్గుమన్న విపక్ష సభ్యులు.. పోడియం వద్ద నిరసన
- ప్రభుత్వ తీరును ఏకిపారేసిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక
- గాంధీ పేరు మార్చడంపై మండిపడ్డ శశిథరూర్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా విపక్ష సభ్యుల వాకౌట్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ఎంజీ నరేగా రద్దుపై పార్ల మెంటులో తీవ్ర గందరగోళం చెలరేగింది. నరేగా రద్దును నిరసిస్తూ విపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. ఇది గాంధీని అవమానించడమేనని అన్నారు. నరేగా స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసు కొస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన 'వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్ (గ్రామిణ్) (వీబీ–జీ రామ్ జీ) బిల్లు– 2025'ను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇది ఎంజీ నరేగా చట్టాన్ని బలహీనపర్చడమేనని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాల పేర్లను మార్చడం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న పని. అయినా కేంద్రం మారుస్తూనే ఉంది. పథకాల పేర్లను మార్చడం అంటే మోదీ ప్రభుత్వానికి ఎందుకంత ఇష్టమో అర్థం కావట్లేదని అన్నారు. ఎంజీ నరేగా చట్టం పేద ప్రజలకు 100 రోజుల ఉపాధి హామీ కల్పిస్తోంది. ఈ కొత్త బిల్లుతో ప్రస్తుత చట్టాన్ని బలహీనపర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ బిల్లులో ఒకటో, రెండో కొత్త విషయాలు చేర్చారు. పని దినాలను పెంచారు. అంతేగానీ.. వేతనాన్ని పెంచారా అని ప్రియాంక ప్రశ్నించారు. ఈ బిల్లుతో ఉపాధి హామీ పథకంపై కేంద్రం నియంత్రణను పెంచి, నిధులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరి ఇష్టానుసారం గానో బిల్లులను ఆమోదించుకుంటామంటే కుదరదు. ఈ బిల్లును తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలని ప్రియాంక అన్నారు. ప్రియాంక మాట్లాడుతుండగా.. ట్రెజరీ బెంచ్‌లో కొందరు 'ఫ్యామిలీ' అంటూ వ్యాఖ్యలు చేశారు. దీనికి ఆమె స్పందిస్తూ.. మహాత్మా గాంధీ మా కుటుంబానికి చెందిన వ్యక్తి కాదు కానీ, మా కుటుంబ సభ్యుడితో సమానం. గాంధీజీని యావత్ దేశం అలాగే భావిస్తోందని కౌంటర్ ఇచ్చారు. అనంతరం టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ మాట్లాడుతూ రాముడి పేరుతో కేంద్రం దోపిడీకి పాల్పడుతోందని దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే, విపక్షాల ఆరోపణలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తిప్పికొట్టారు. మహాత్మాగాంధీ అంటే తమకు ఎంతో గౌరవమని, ఆయన సిద్ధాంతాలను తమ ప్రభుత్వం పాటిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వాల కంటే మోదీ సర్కారు ఎంతో కృషి చేసిందని తెలిపారు. పేదల సంక్షేమం, ఉపాధి పెంపు కోసమే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ బిల్లుపై లోక్‌సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. కేంద్రం తీరును నిరసిస్తూ విపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. అనంతరం గాంధీజీ ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభ నుంచి వాకౌట్ చేశాయి. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా ఈ బిల్లును వ్యతిరేకించారు. ఈ పథకానికి గాంధీ పేరును తొలగించడం అనైతికమని అన్నారు. అంతేగాక, రాముడి పేరును అపవిత్రం చేయొద్దంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం కూడా థరూర్ ఈ పేరు మార్పుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ఎంజీనరేగా పేరు మార్చి.. కేంద్రం కొత్తగా జీ రామ్ జీ బిల్లు తీసుకురావడంపై జరుగుతున్న వివాదం దురదృష్టకరం. గ్రామ స్వరాజ్ సిద్ధాంతాలు, రామరాజ్య ఆదర్శాలు ఎన్నటికీ ఒకదానితో ఒకటి పోటీపడేవి కాదు. గాంధీజీ దృక్పథానికి అవి రెండు మూల స్తంభాల్లాంటివి. ఇప్పుడు పథకానికి పేరు మార్చడం అంటే ఆయన ఆదర్శాలను విస్మరించినట్లే. ఆయన వారసత్వాన్ని అగౌరపర్చే ప్రయత్నం చేయొద్దని థరూర్ అన్నారు.శశిథరూర్ గత కొంతకాలంగా కాంగ్రెస్ తో విభేదిస్తూ మోదీ ప్రభుత్వంపై బహిరంగంగానే ప్రశంసలు కురిపిస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో సొంత పార్టీ నేతల ఆగ్రహానికి గురవుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా బిల్లు విషయంలో కాంగ్రెస్‌కు మద్దతుగా మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## గాంధీ అన్నా..పేదలన్నా మోడీకి నచ్చదు

### కేంద్రం తీరుపై మండిపడ్డ విపక్షనేత రాహుల్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:** ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవని, మహాత్మాగాంధీ ఆలోచనలు, పేదల హక్కులు నచ్చవని ఎక్స్‌లో ఆరోపించారు. కేంద్రం తీసుకురాబోతున్న కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రోడ్ల నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతాయని ఆయన అన్నారు.




సంపాదకీయం

# ఎన్నికల సంస్కరణలపై ఆసక్తిలేని కాంగ్రెస్?

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో నానా తంటాలు పడుతోంది. పదేళ్లపాటు యూపిఎ ద్వారా ఓ వెలుగు వెలిగి నానా అరాచకాలకు పాల్పడింది. ఆనాడు పదేళ్లు ఎలా అధికారంలోకి వచ్చిందన్నది చెప్పడం లేదు. కేవలం ఓటు చోరీపైనే అధికారంలోకి వచ్చారా అన్నది ప్రజలకు చెప్పాలి. స్వాతంత్ర్యానం తరం అనేక ఏళ్లపాటు అధికారంలో ఉంది. అప్పుడు మరి ఓటు చోరీ చేశారా అన్నది చెప్పాలి. పార్లమెంటు లో ఓటు చోరీ సందర్భంగా కొన్ని మౌళిక ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి కాంగ్రెస్ పార్టీ, విపక్ష నేత రాహుల్ సమాధానం చెప్పలేక పోయారు. హోంమంత్రి అమిత్ షా అనేక విషయాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం ఎవరు ప్రధానిగా ఉండాలని ఓటింగ్ జరిగితే అంతా సర్దార్ పటేల్ పేరు చెప్పారు. కానీ నెహ్రూ మత్రమే ప్రధాని అయ్యారు. ఇందిర హయాంలె అలహాబాద్ హైకోర్టు, ఆమె ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. అలాగే ప్రధాన న్యాయమూర్తుల సీనియారిటీని కాదని ఐదో స్థానంలో ఉన్న వ్యక్తిని చీఫ్ జడ్జిగా నియమించారు.ఇలా అనేక అంశాలను అమిత్ షా ప్రస్తావించారు. ఇవన్నీ ఎందుకు చర్చించాలంటే ... కాంగ్రెస్ అధికారం కోల్పోతే ఓట్ చోరీ జరగిందని ఇటీవల రాహుల్ రంకెలు వేస్తున్నారు. ఢిల్లీలో ర్యాలీలు తీసి నానా హంగామా చేశారు. నిజానికి సర్‌పై చర్చలో ప్రధాన అంశాలేవీ చర్చకు రాలేదు. ఎన్నికల సంస్కరణలపై చర్చలో కాంగ్రెస్‌కు పెద్దగా ఆసక్తి లేదు. కేవలం ఓట్ల తొలగింపుపైనే కాంగ్రెస్ మండిపడుతోంది. అయితే పాక్, బంగ్లాదేశ్‌ల నుంచి అక్రమంగా వసలవచ్చిన వారి ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల సంఘం తన విధిని తాను చేసుకుంటూ పోతోంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడం ద్వారా రాహుల్ రాజ్యాంగ ద్రోహానికి పాల్పడ్డారనే భావించాలి. అలాగే భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దాఖలైన ఫిర్యాదులపై చట్టసభల స్పీకర్ ఉత్తర్వులు వెలువరించటానికి కాలవ్యవధిని నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు గత తీర్పుల్లో ప్రకటించింది. కోర్టు ధిక్కార ఉత్తర్వుల దాకా వెళ్లిన దాఖలాలూ ఉన్నాయి. అయినా, రాజ్యాంగం ప్రసాదించిన విచక్షణ హక్కును సభాపతి సహేతుకమైన సమయంలో ఉపయోగించట్లేదనేది వాస్తవం. దీనిని ఎక్కడా రాహుల్ ప్రస్తావించలేదు. పార్లమెంట్ చర్చలో ఎక్కడా ఫిరాయింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే ఒక రాజకీయ పార్టీ టికెట్‌పై ఎన్నికల్లో గెలిచిన ఒక సభ్యుడు ఎన్నికల తర్వాత అధికార పార్టీలో చేరడం అలవాటు చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా ఇది జరుగుతోంది. గెలిచిన వారు మరో రాజకీయ పార్టీలో చేరటం ఆనవాయితీగా మారింది. ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడిన సభ్యుడు ఆ ఓటర్ల తీర్పును కాలరాచి తన ఇష్టానుసారంగా అధికారంలో ఉన్న పార్టీలోకి మారిపోతున్నారు. పార్టీలు మారే ఈ విధానం మొట్టమొదటగా హర్యానాలో 'ఆయారామ్ గయారామ్'గా, ప్రచారంలోకి వచ్చింది. అధికారంలో ఉన్న పార్టీలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఎక్కువగా తెచ్చుకునే అవకాశం ఉంటుందని చెప్పడం ద్వారా రాజకీయ పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. అంటే విపక్షంలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోక పోవడం అధికార పార్టీ తప్పిదంగా గుర్తించాలి. ఇలా పార్టీలు మారడం తెలుగు రాష్ట్రాల్లో చూశాం. తన నియోజక వర్గంలోని ఓటర్ల అభీష్టం మేరకే అధికార పార్టీ కండువా కప్పుకొన్నట్టు చెప్పుకోవటం సాకు మాత్రమే. అక్రమంగా వెనుకేసుకున్న ఆస్తులను సీబీఐ లేదా ఇతర దర్యాప్తు సంస్థల నుంచి కాపాడుకునేందుకు, దర్యాప్తులు జరగకుండా చూసుకునేందుకు చేస్తున్న విన్యాసాలు తప్ప మరోటి కాదు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. దీనిపై పార్లమెంటులో చర్చించడం రాహుల్‌కు ఇష్టం ఉండదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ ప్రోత్సహించింది. ఇలా చర్చిస్తే తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అన్న భయం. అందుకే అక్రమంగా ఉన్న ఓట్లను తొలగించడం రాహుల్‌కు నచ్చదు. ఓట్ చోరీ అంటూ ప్రచారం చేసి బీహార్‌లో బొక్కబోర్లా పడ్డారు. కాంగ్రెస్ ఓట్ చోరీకి ఇండియా కూటమితో సంబంధం లేదని కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా తాజాగా చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు కనువిప్పు కావాలి. ఇండియా కూటమిలో దీనిపై స్పష్టత లేదా ఏకాభిప్రాయం లేదని అర్థం అవుతోంది. 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అనేది ఒకటి ఉన్నదని, దానికి కట్టుబడి ఉండాలనే నియమం చాలామంది చట్టసభల సభ్యుల్లో కనపడడం లేదు. ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలో చేరిన సభ్యుల సభ్యత్వం రద్దు ఫిర్యాదులు ఎంతకాలానికి పరిష్కారమవుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఐదేండ్ల సభ కాలపరిమితి కూడా ముగిసిపోతోంది. కోర్టుల్లో కూడా కేసులు తేలడం లేదు. తెలంగాణలో వేములవాడ ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదం దాదాపు ఓ దశాబ్ద కాలం నడిచింది. ఆయన భారత పౌరుడా కాదా అన్నది కూడా తేల్చడంలో ఏళ్లు పడితే ఎలా. ఇవన్నీ కూడా ఎన్నికల సంస్కరణలో చర్చించాల్సిన అంశాలే. ఎన్నికల అంశాలన్నింటిని చర్చించి పారదర్శక విధానాలు అవలంబించాలి. అప్పుడే మన ఎన్నికల వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. అది చేయకుండా కేవలం ఓట్ చోరీ అంటూ అక్రమ వలసదారులకు అండగా దేశంలో స్థానం కల్పించడం దేశద్రోహమే అవుతుంది. అందువల్ల సమగ్ర ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగాలి. తద్వారా రాహుల్ మంచి ఇమేజ్ సంపాదించుకోవచ్చు. అందుకు కాంగ్రెస్ పూనుంటే బాగుండేది. కానీ ఎన్నికల సంస్కరణలకు ఎవరు కూడా సిద్ధంగా లేరని అర్థం అవుతోంది. అందుకే చర్చ అసమగ్రంగానే సాగింది.



## సిడ్నీ దాడి ఉగ్రవాది సాజిత్‌కు భారత పాస్‌పోర్టు

### అతను హైదరాబాద్ వాసిగా పేర్కొన్న పోలీసులు

### స్టూడెంట్ వీసాపై వెళ్లి ఆస్ట్రేలియాలోనే నివాసం



**హైదరాబాద్, డిసెంబర్ 16 :** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటనకు సంబంధించి కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బోండీ బీచ్‌లో కాల్పులు జరిపిన నిందితుల్లో ఒకడైన సాజిద్ అక్రమ్ (50) వద్ద భారత పాస్‌పోర్ట్ ఉన్నట్లు ఆస్ట్రేలియా అధికారులు గుర్తించారు. అతడు హైదరాబాద్ నుంచి పాస్‌పోర్టు పొందినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ డీజీపీ కార్యాలయం దీనిపై ప్రకటన విడుదల చేసింది. సాజిద్ అక్రమ్ హైదరాబాద్ వ్యక్తి అని వెల్లడించింది. ఇక్కడే బీకామ్ చదివిన సాజిద్ 27 ఏళ్ల క్రితం 1998లో విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియా వెళ్లాడు. యూరోపియన్ యువతి వెనెరా గ్రోసోను వివాహం చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు నవీద్ అక్రమ్, కుమార్తె. వీరిద్దరూ ఆస్ట్రేలియా పౌరులే. సాజిద్ అక్రమ్ ఇప్పటికీ భారత పాస్‌పోర్టునే వినియోగిస్తున్నాడు. అయితే, హైదరాబాద్‌లో అతడికి అతి తక్కువ సంబంధాలు ఉన్నాయని, ఆస్ట్రేలియాకు వలస వెళ్లాక సాజిద్ ఆరుసార్లు భారత్‌కు వచ్చాడని తెలిపింది. కుటుంబ, ఆస్తులకు సంబంధించిన వ్యవహారాల కోసమే ఇక్కడకు వచ్చాడు. హైదరాబాద్‌లో ఉన్నప్పుడు అతడికి ఎలాంటి నేర చరిత్ర లేదు. ఉగ్రవాదులతో సాజిద్‌కు సంబంధాలపై తమకేమీ తెలియదని హైదరాబాద్‌లోని కుటుంబసభ్యులు తెలిపారని తెలంగాణ డీజీపీ కార్యాలయం తమ ప్రకటనలో వెల్లడించింది. సిడ్నీలోని బోండీ బీచ్‌లోఆదివారం యూదులు 'హనుక్కా ఉత్సవం చేసుకుంటుండగా ఈ ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. సాజిద్ అక్రమ్, అతడి కుమారుడు 24 ఏళ్ల నవీద్ అక్రమ్.. విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో సాజిద్ హతమవ్వగా.. నవీద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరికి ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా(ఐసిస్)తో సంబంధాలున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు.ఆస్ట్రేలియాలోని సిడ్నీ బాండి బీచ్‌లో డిసెంబర్ 14న జరిగిన ఉగ్రదాడిలో 15 మంది మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. యూదుల హనుక్కా వేడుకలను లక్ష్యంగా చేసుకుని తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24) కాల్పులు జరిపారు. దాడికి ముందు నవంబర్‌లో తండ్రీకొడుకులు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి వచ్చారు. అక్కడ ఐఎస్ఐఎస్–సంబంధిత ప్రాంతాల్లో శిక్షణ తీసుకున్నారనే అనుమానాలు ఉన్నాయి. వారి వాహనంలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్‌లు, హోమ్‌మేడ్ ఐఎస్ఐఎస్ జెండాలు లభ్యమయ్యాయి. దాడి ఐఎస్ఐఎస్ భావజాలం ప్రేరేపితమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ప్రకటించారు. ఈ ఘటనపై భారత నిఘా సంస్థలు సాజిద్ కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తున్నాయి. విషయం తెలిసిన హైదరాబాద్‌లోని అతడి బంధువులు షాక్‌కు గురయ్యారు. దర్యాప్తు కొనసాగుతోంది. అయితే, తండ్రి చనిపోయిన సమయంలో భారతదేశానికి సాజిద్ రాలేదని పోలీసులు చెప్తున్నారు.సాజిద్ అక్రమ్ ఐఎస్ఐఎస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు కలిగి ఉన్నట్లు కుటుంబ సభ్యులకు తెలియదని పోలీసులు అంటున్నారు. సాజిద్ అక్రమ్, అతని కుమారుడు నవీద్ ఉగ్రవాదం వైపు వెళ్ళడానికి స్థానిక ప్రభావం లేదని గుర్తించారు. 1998 సమయంలో సాజిద్ అక్రమ్ పై భారతదేశంలో ఎటువంటి కేసులు లేవని పోలీసులు అంటున్నారు.



## బ్రెజిల్‌లో తుఫాన్ బీభత్సం

### బలమైన గాలులకు కుప్పకూలిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:** బ్రెజిల్ బలమైన తుఫాను అతలాకుతలం చేసింది. బలమైన గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దక్షిణ బ్రెజిల్‌లోని రియో గ్రాండే డో సుల్ రాష్ట్రంలో గాలుల తీవ్రత అధికంగా ఉంది. ఈ గాలుల తీవ్రతకు మెట్రోపాలిటన్ ప్రాంతంలోని పోర్టో అలెగ్రే సమీపంలో గల గువైబా నగరంలో ఉన్న స్టాట్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం ఒక్కసారిగా నేలకూలిపోయింది. దాదాపు 24 మీటర్ల పొడవున్న ఈ విగ్రహం హవాన్ రిటైల్ దుకాణంలోని పార్కింగ్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. అయితే, బలమైన గాలులకు అది ఒక్కసారిగా కూలి పార్కింగ్ ప్లేస్‌లో పడిపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విగ్రహం కూలుతున్న దృష్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక తుఫాన్ సమయంలో గాలి వేగం గంటకు 90 కిలోమీటర్లకు మించి నమోదైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. మెట్రోపాలిటన్ ప్రాంతమంతా తీవ్రమైన వాతావరణ హెచ్చరికలు జారీ అయ్యాయి.

## నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు ఊరట



**న్యూఢిల్లీ, డిసెంబర్ 16:** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసులో వారిరువురితో పాటు మరో ఐదుగురిపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకునేందుకు ఢిల్లీ కోర్టు మంగళవారం నిరాకరించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం లేదా పిఎంఎల్‌ఎ కింద ఇడి దాఖలు చేసిన ఫిర్యాదును ఎఫ్ఐఆర్ లేకుండా సమర్థించలేమని రోస్ అవెన్యూ కోర్టు పేర్కొంది. ఈ కేసులో ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, దీంతో ఇడి చార్జిషీటుపై ముందస్తుగా స్పందించలేమని తెలిపింది. నేషనల్ హెరాల్డ్ మాతృసంస్థ అయిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌ను మోసపూరితంగా స్వాధీనం చేసుకోవడానికి కుట్రపన్నారని ఆరోపిస్తూ సోనియా, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ విదేశీ విభాగం చీఫ్ శామ్ పిట్రోడా సహా ఐదుగురిపై ఆర్థిక నేరాల విభాగం (ఇఒడబ్ల్యు) గత నెలలో నివేదికను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇడి అందించిన సమాచారం ఆధారంగా ఇఒడబ్ల్యు ఈ నివేదికను సమర్పించింది.

# వైద్యారోగ్య రంగంలో ప్రమాణాలకు పెద్దపీట

మొదటి పేజీ తరువాయి

అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరులకు సంబంధించిన డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశామన్నారు. రియల్ టైమ్‌లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ద్వారా ఇంటిగ్రేట్ చేస్తున్నామని చెప్పారు. వివిధ అంశాల్లో పౌరులకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ నాన్సింగ్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలన్నారు. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నామని సీఎం తెలిపారు. రోగం వచ్చిన తర్వాత తీసుకునే జాగ్రత్తల కంటే ఆ జబ్బు రాకుండా ముందస్తుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ టెక్నాలజీస్‌పై దృష్టి పెట్టాలని సూచనలు చేశారు. తద్వారా వైద్యారోగ్యంపై వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి ఎక్స్‌పర్ట్ గ్రూప్ సలహాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రతీ రంగంలోనూ టెక్నాలజీ ద్వారా అత్యుత్తమ ప్రమాణాలు తీసుకుని రావాలన్నదే తమ



లక్ష్యమని స్పష్టంచేశారు. సామర్ధ్యాల పెంపుతో పాటు ప్రజలకు అత్యున్నత సేవలు అందాలన్నారు. క్వాంటం, ఏఐతో రియల్ టైమ్ డేటా విశ్లేషణ లాంటి వాటి ద్వారా ప్రజలకు సేవలు అందాలని చెప్పారు. ప్రస్తుతం ఏఐ ద్వారా నాలెడ్జి వ్యవస్థీకృతం అయ్యిందన్నారు. గ్లోబల్ కమ్యూనిటీకి సేవలు అందించేలా ప్రస్తుతం అంతా సామర్ధ్యాలను పెంచుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కాగా... అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందంలో యూఎస్ ఏఐడీఎస్ ప్రతినిధి పీటర్ పాయిట్, డబ్ల్యూహెచ్‌వో సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్, ఏఐజీ చైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ ప్రతినిధి ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, ఆర్తి అహుజా, రిజ్వాన్ కౌయిటా, శ్రీకాంత్ నాదముని, గగన్ దీప్ కాంగ్, మార్గరెట్ ఎలిజిబెత్, నిఖిల్ టాండన్, ఇతర వైద్య నిపుణులు ఉన్నారు. ఈ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో కూల్చివేతలపై సీబీఐ విచారణ జరిపించాలి



మొదటి పేజీ తరువాయి

ఊరట లభించినప్పటికీ, భారీ పోలీసు బందోబస్తు మధ్య ఇళ్లను కూల్చివేయడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడుతూ... రూ.150 కోట్ల విలువైన 2.17 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకే ఈ కుట్ర జరిగిందని ఆరోపించారు. చంద్రబాబు గత ప్రభుత్వ హయాంలోనే నకిలీ పత్రాలు సృష్టించి, 2016లో బ్యాక్ డేట్‌తో ఒక బోగస్ సొసైటీని రిజిస్టర్ చేసి, ఉద్దేశపూర్వకంగా న్యాయపరమైన వివాదాన్ని సృష్టించారని విమర్శించారు. ఈ కూల్చివేతల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్, స్థానిక ఎంపీ, జనసేన కార్పొరేటర్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. గత 25 ఏళ్లుగా చట్టబద్ధంగా నివసిస్తున్న 42 కుటుంబాలకు చెందిన ఇళ్లను కూల్చివేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు అన్ని అనుమతులు పొంది, బ్యాంకు రుణాలకు ఈఎంఐలు కూడా చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. అసలు ఆ భూమి వారిది కానప్పుడు ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ప్రశ్నించారు. ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలు వివాదాస్పద భూములను గుర్తించి, వాటిపై కేసులు సృష్టించి, కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయసహాయం అందిస్తామని జగన్ హామీ ఇచ్చారు. ఈ అక్రమ కూల్చివేతలకు పాల్పడిన ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ సమస్యను పరిష్కరించి, బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఘటన వెనుక ఉన్న వాస్తవాలు, పెద్దల పాత్ర బయటకు రావాలంటే సీబీఐ విచారణ ఒక్కటే మార్గమని జగన్ స్పష్టం చేశారు.

# ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

## చైల్డ్ కేర్ లీవ్ వయో పరిమితి ఎత్తివేత

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు మరో శుభవార్త అందించింది. చైల్డ్ కేర్ లీవ్ వినియోగంపై పిల్లల వయో పరిమితిని పూర్తిగా తొలగిస్తూ ఆర్థిక శాఖ జీవో ఎంఎస్ నం.70 జారీ చేసింది. ఇకపై మహిళా ఉద్యోగులు, ఇంకా, ఒంటరి పురుష ఉద్యోగులు మొత్తం 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్‌ను తమ ఉద్యోగ విరమణ వరకు ఎప్పుడైనా వినియోగించుకోవచ్చు. పిల్లల వయసు ఎంతైనా సరే, దివ్యాంగ పిల్లల సంరక్షణతో సహా వివిధ అవసరాలకు ఈ సెలవు అందుబాటులో ఉంటుంది. గతంలో పిల్లల వయసు 18 ఏళ్లు (దివ్యాంగులకు 22 ఏళ్లు) దాటితే ఈ సదుపాయం లభ్యం కాదు. ఇప్పుడు ఆ పరిమితి ఎత్తివేతతో మహిళా ఉద్యోగులు పిల్లల అవసరాలు, వైద్య పరీక్షలు, అనారోగ్యం లేదా ఇతర కారణాలు కోసం సర్వీసు ముగిసే వరకు ఈ లీవ్ తీసుకోవచ్చు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల ఉద్యోగుల సంఘాలతో జరిపిన సమావేశంలో ఈ హామీ ఇచ్చిన నేపథ్యంలో ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నిర్ణయంతో మహిళా ఉద్యోగుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# పరకామణి లెక్కింపు ఇంకా పాతపద్ధతేనా?

**అమరావతి :** టీటీడీ పరకామణి లెక్కింపును ఆధునీకరించాలని రాష్ట్ర హైకోర్టు సూచించింది. ఆధునికకాలంలో కూడా పాతపద్ధతిలో లెక్కింపు సరికాదని తెలిపింది. పరకామణి చోరీ కేసుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. ఈ సందర్భంగా హైకోర్టు పలు కీలక సూచనలు చేసింది. తిరుమల శ్రీవారి పరకామణిలో జరిగే చోరీలను సాధారణ దొంగతనంగా చూడటానికి వీల్లేదని స్పష్టం చేసింది. కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురయితే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని హైకోర్టు తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు పక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరముందని వెల్లడించింది. మానవ ప్రమేయాన్ని తగ్గించి.. యంత్రాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. టీటీడీలో ఇలాంటి చోరీ ఘటనలు జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు అదే పాత విధానాన్ని అనుసరించడం సరికాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. కానుకల లెక్కింపునకు సేవాభావంతో వచ్చిన భక్తులను దుస్తులు లేకుండా సోదాలు చేయడం, దొంగల్లా అవమానించడం తగదని పేర్కొంది. కానుకలు లెక్కింపునకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలని సూచించింది. ఈ క్రమంలోనే ఇరుపక్షాల న్యాయవాదులకు ఏపీ హైకోర్టు పలు సూచనలు చేసింది.

# జగన్‌కు న్యాయస్థానాలంటే లెక్కలేదు

**పరకామణి చోరీని చిన్న విషయంగా మాట్లాడారు**

**పరకామణి లెక్కింపులో ఎఐ వినియోగం స్వాగతిస్తున్నాం**

**మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి :** జగన్‌కు చట్టాలన్నా,న్యాయస్థానాలన్నా గౌరవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం.. న్యాయస్థానాల పట్ల జగన్ వ్యవహార శైలిని తప్పుపట్టారు. 'జగన్ తన అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు గైర్హాజరవుతాడు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తున్నా అభ్యంతరం వ్యక్తం చేస్తాడు. న్యాయస్థానాలంటే జగన్‌కు ఏమాత్రం లెక్కలేదని అంటూ విమర్శలు గుప్పించారు సీఎం. పరకామణి చోరీ కేసును సాధారణ కేసుగా చూడటాన్ని హైకోర్టు కూడా తప్పు పట్టిందని గుర్తు చేశారు. భక్తులు కానుకగా సమర్పించిన సొమ్ము చోరీ కావటం సెంటిమెంట్‌తో ముడిపడిన అంశం అని.. పరకామణి లెక్కింపులో కూడా ఏఐ వాడాలని న్యాయస్థానాలు చెప్పటం శుభ పరిణామం అన్నారు. పీపీపీ వైద్య కళాశాలల విషయంలో వైసీపీ ఎంపీలు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం తప్పుదోవ పట్టించే యత్నం చేశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంపై తనను తప్పుదోవ పట్టించే యత్నం చేయవద్దని కేంద్ర ఆర్థిక మంత్రి గట్టిగా చెప్పటంతో వారు వెనుదిరిగారన్నారు. పీపీపీ అనేది ప్రపంచ వ్యాప్తంగా అమలవుతున్న సక్సెక్ మోడల్ అని.. అన్ని రంగాల్లోనూ ఇది అమలవుతోందన్నారు సీఎం. దీని కారణంగా సీట్లు పెరగటంతో పాటు పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఉద్యోగ నియామక పత్రాలు అందచేయటం అభ్యర్థులకు గొప్ప అనుభూతినిస్తుందన్నారు ముఖ్యమంత్రి. నాడు డీఎస్సీ, నేడు యువగళం పేరిట పోలీసు కానిస్టేబుల్ నియామకాలు ఈ తరహా విధానం అందుకే అనుసరిస్తున్నామని చెప్పారు సీఎం చంద్రబాబు.

# కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ



మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఎంపికైన 5,757 మంది పోలీస్ కానిస్టేబుళ్లకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం మంగళగిరిలో మంగళవారం జరిగింది. మంగళగిరి ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరై అభ్యర్థులకు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. "కానిస్టేబుల్ ఉద్యోగాలపై ఉన్న కేసులను అధిగమించి, నాలుగేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నియామకాలు పూర్తి చేశాం. మా ప్రభుత్వంలో ఉద్యోగాలు వస్తాయి... వేరే వాళ్లు వస్తే పోతాయి" అని అన్నారు. తన హయాంలో గతంలో 23 వేలకు పైగా పోలీస్ ఉద్యోగాలు, మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని గుర్తుచేశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును ప్రస్తావించారు. "ఆనాడు వివేకానందరెడ్డి గుండెపోటుతో చనిపోయారని చెబితే నేను కూడా నమ్మాను. కానీ ఆయన్ను దారుణంగా హత్య చేశారు. అక్కడికి వెళ్లిన సీఐ ఉన్నతాధికారులకు వాస్తవాలు చెప్పలేదు. ఆ తర్వాత 'నారాసుర రక్తచరిత్ర' అంటూ నాపైనే ప్రచారం చేసి 2019లో గెలిచారు. ఆ రోజు పోలీసులు అప్రమత్తంగా ఉండి ఉంటే నేను ఓడిపోయేవాడిని కాదు" అని కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారి పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత కూడా పాల్గొన్నారు. కొత్తగా నియమితులైన కానిస్టేబుళ్లకు ఈ నెల 22వ తేదీ నుంచి 9 నెలల పాటు శిక్షణ ప్రారంభం కానుంది.

# ధ్వజస్తంభాల కోసం దివ్యవృక్షాల వనం



మొదటి పేజీ తరువాయి

పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు అధ్యక్షతన మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. సమావేశం అనంతరం పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చైర్మన్ బీఆర్ నాయుడు మీడియా సమావేశంలో వివరించారు. పద్మావతి చిన్న పిల్లల ఆస్పత్రి నిర్మాణానికి అదనంగా రూ.48 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. టీటీడీలోని 31 విద్యా సంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ముంబాయిలోని బాంద్రాలో రూ.14.4 కోట్లతో ఆలయ నిర్మాణం చేపడతామని.. అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. టౌన్ షిప్‌లో వసతి సదుపాయంతో పాటు అన్నప్రసాద సముదాయం, ఇతర వసతులు భక్తులకు కల్పిస్తామని అన్నారు. కాటేజ్ డోనార్ స్కీంలో మార్పులకు ఆమోదం తెలిపామన్నారు. పద్మావతి కాలేజీలో అదనంగా 270 సీట్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని.. . టీటీడీలోని నాలుగు కేటగిరిలలోని 60 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. తిరుపతిలోని పలు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. శ్రీవారి పోటులో 18 సూపర్‌వైజ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. తిరుమలలోని వీధులకు పేర్లు పెట్టేందుకు కమిటీ నియామకం జరిగిందన్నారు. టీటీడీలోని కాలేజ్‌లలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాల్లోని 62 మంది పరిచారక, అర్చకులు జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదనంగా ఓ సన్నిధి గొల్ల నియమానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కాలిబాటలో అనుభవమున్న 18 మంది అధికారుల నియామకానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా తలకోనలోని శ్రీ సిద్దేశ్వర స్వామివారి ఆలయ పునః నిర్మాణ పనులలో భాగంగా రెండవ దశలో రూ.14.10 కోట్లు మంజూరుకు నిర్ణయించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఉన్న 2100 హాస్టల్ సీట్లకు అదనంగా మరో 270 హాస్టల్ సీట్లు పెంచాలని నిర్ణయించారు. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో నాలుగు కేటగిరిలలో ఖాళీగా ఉన్న 60 పోస్టులకు ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా త్వరలో భర్తీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుపతిలో టీటీడీ నిర్వహిస్తున్న రోడ్ల నిర్వహణ, మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలోని రహదారులు, ప్రధాన కూడళ్ళ పేర్లను వైష్ణవ పురాణాలు, ఆళ్వార్లు, అన్నమాచార్య సంకీర్తనలలోని శ్రీవారి నామాలు, తదితర పేర్లతో మార్చేందుకు కమిటీ ఏర్పాటు చేశాం. ఈ కమిటీలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ డా. చక్రవర్తి రంగనాథన్, అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా.మేడసాని మోహన్, పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా.డి.ప్రభాకర్ కృష్ణమూర్తిల తో కమిటీ ఏర్పాటు చేశాం. శ్రీవారి ఆలయంలో ఒక ప్రధాన సన్నిధి యాదవతో పాటు అదనంగా మరో సన్నిధి యాదవ పోస్టుల ఏర్పాటు, నిబంధనల ప్రకారం భర్తీకి ఆమోదం ఇచ్చారు. తిరుమలలోను, కాలిబాటలో ఉన్న పురాతన ప్రాశస్త్యం గల నిర్మాణాల పరిరక్షణ కొరకు ప్రత్యేకంగా ఒక విభాగం ఏర్పాటు చేసి, అనుభవం గల అధికారుల నియామకానికి ఆమోదం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలులో ఉన్న మధ్యాహ్న భోజన పథకం తరహాలో టీటీడీ ఎస్వీ జూనియర్ కళాశాల, ఎస్వీడబ్ల్యూ జూనియర్ కళాశాలలో డేస్కాలర్‌లకు మధ్యాహ్న భోజనం అందించాలని నిర్ణయం. జగిత్యాల జిల్లా కొండగట్టులోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం వసతి సముదాయం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు.

## ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు పంజాల ఐలయ్య



**ఖమ్మం , డిసెంబర్ 16 : ( సమయం న్యూస్ ) :** జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంకు చెందిన క, రచయిత పంజాల ఐలయ్యకు ప్రపంచ తెలుగు కవుల మహాసభలలో పాల్గొనేందుకు గాను నిర్వాహకులు నుండి ఆహ్వానం అందింది. ఏదులాపురం మున్సి పాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీకి చెందిన కవి ,రచయిత పంజాల ఐలయ్య విశ్రాంతి ఉపాధ్యా యుడు. మాతృభాష ప్రయోజనాలను ప్రాముఖ్యతను వివరిస్తూ తెలుగు సాహిత్య , సాంస్కృతిక ,కళాభి వృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 27, 28 తేదీల్లో విజయ వాడలో మహాసభలు నిర్వహి స్తున్నారు. కాగా , ఈ సందర్భాన్ని పురస్క రించుకొని ప్రపంచ తెలుగు కవుల సంఘం అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ , పంజాల ఐలయ్యకు ఆహ్వాన లేఖ పంపించారు. ఈ మహాసభల్లో తెలుగు భాష పై పంజాల ఐలయ్య కవిత గానం చేయనున్నారు.

## 20 న జిల్లాలో డబ్బు, మీ హక్కుపై శిబిరం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, డిసెంబర్ 16: ( సమయం న్యూస్ ):** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు, మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమం డిసెంబర్ 31 వరకు కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, భీమా, తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో ఎంసీఏ, ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, బ్యాంకులు ఉమ్మడి శిబిరాలను నిర్వహిస్తాయని, ఇందులో భాగంగా ఈ నెల 20 న (శనివారం) ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఉమ్మడి శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్‌బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ హెచ్ టి టి పి ఎస్:// ఉద్గమ్. ఆర్ బి ఐ. ఒ ఆర్ జి. ఇన్ ) ద్వారా పొందవచ్చుని, క్లెయిమ్ చేసుకోని ఆర్థిక పరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు ఉమ్మడి శిబిరంలో బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిబిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించవచ్చుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు మూడవ విడత పంచాయతీ ఎన్నికలు

- ఏడు మండలాల పరిధిలో 168 జిపిలకు, 1372 వార్డులకు పోలింగ్



**ఖమ్మం, డిసెంబర్16:(సమయం న్యూస్ )** జిల్లాలో ఈ నెల 17న నిర్వహించనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రకటనలో తెలిపారు. ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాల పరిధిలో ఉన్న 191 గ్రామ పంచాయతీలు, 1742 వార్డులకు మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు గతంలో నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్లు స్వీకరించామని అన్నారు.మూడవ విడతలో ఒక జిపి, 9 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదని, 22 గ్రామ పంచాయతీలు, 361 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 168 గ్రామ పంచాయతీ లకు మొత్తం 485 మంది, 1372 వార్డులకు మొత్తం 3369 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. 2091 బ్యాలెట్ బాక్సులు, 2092 పోలింగ్ అధికారులు, 2637 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు.మూడవ విడతలో 31 లొకేషన్స్ లోని 318 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 44 వేల 283 మంది ఓటర్లు తమ ఓటు హక్కువినియోగించుకొనున్నారని, ఇందులో లక్షా 18 వేల 900 మంది పురుష, లక్షా 25 వేల 380 మంది మహిళా, 3 గురు ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సర్పంచిని సన్మానించిన ఏజిపి కిరణ్ సాగర్ రావు



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 16 :** గజ్వేల్ మండలం పిడిచెడు గ్రామ సర్పంచి న్యాయవాది పెద్దిరెడ్డి అశోక్ రెడ్డిని మంగళవారం గజ్వేల్ చెందిన న్యాయవాదులు ఘనంగా సన్మానం చేశారు. కోర్టు బయట కలిసి శాలు తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ కిరణ్ సాగర్ రావు, బాల ముకుందా రెడ్డి, కర్ణాకర్, హరిశంకర్, బాగయ్య, నరసింహ చారి బిఆర్ఎస్ నాయకులు మద్ది నరేందర్ తదితరులున్నారు.

## వానరానికి అంత్యక్రియలు నిర్వహించిన నాయిని సందీప్.



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 16 :** అనారోగ్యంతో విగత జీవిగా పడి ఉన్న వానరానికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన బీజేపీ సీనియర్ నాయకుడు నాయిని సందీప్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సి పాలిటీ 12వ వార్డులో ఒక వానరం విగతజీవిగా పడి ఉందని కాలనీ వాసులు ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి చూడగా చలనం లేకుండా ఉన్న వానరాన్ని తీసుకొని వెళ్లి కల్పకవనం అర్బన్ పార్క్ లో అంత్యక్రియలు ( పూడ్చివేయడం ) నిర్వహిం చడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అవినాష్ చారి, స్వామి యాదవ్ లు పాల్గొన్నారు.

# 800 మంది పోలీసులతో భారీ బందోబస్తు

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS
- మూడో విడత ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి.
- ఎన్నికల కమిషన్ నిబంధనకు లోబడి పని చేయాలి.
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మొహరింపు.




**నారాయణపేట, డిసెంబర్,16(సమయం న్యూస్) :** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో,నిస్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పనిచేస్తూ, ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు.నారాయణపేట జిల్లాలో మొదటి రెండవ విడతల్లో పోలీసులు బాగా పనిచేశారని అదే ఉత్సాహంతో మూడో విడత కూడా బాగా పని చేయాలని సూచించారు. నారాయణపేట జిల్లాలోని మక్తల్, మాగనూరు, కృష్ణ, ఉట్కూర్, నర్వ మండలాల్లో జరిగే సర్పంచ్ ఎన్నికల విధుల నిమిత్తం మక్తల్ పట్టణ కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో హాజరైన పోలీసులకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ %ఘూ% భద్రతాపరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడవ విడత ఎన్నికల కోసం 800 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐదు మండలాలను మొత్తం 29 రూట్లుగా విభజించి భద్రతా ఏర్పాట్లు చేపట్టామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు 05 స్ట్రైకింగ్ ఫోర్సులు, 05 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు ఏర్పాటు చేసి నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసులతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని, మొబైల్ రూట్లు, ఆయా పరిధిలోని గ్రామాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలను వివరించి, అల్లర్లకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల రోజు నుంచి కౌంటింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్ల సమీపంలో 163 (బి.ఎన్.ఎస్.ఎస్) యాక్ట్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో అనవసర రాకపోకలను అనుమతించరాదన్నారు. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్ లేదా ఇతర హానికర వస్తువులు తీసుకురాకుండా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ఊరేగింపులు, ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతి లేదని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, రఘునాథ్, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చివరి దశ ఎన్నికలు కూడా సమర్థవంతంగా నిర్వహించాలి

- ఊట్కూరు,మక్తల్ డిస్ట్రిబ్యూషన్/
- రిసెప్షన్ సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్.



**నారాయణపేట, డిసెంబర్,16(సమయం న్యూస్) :** జిల్లాలో తొలి, రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా ముగించినట్లే చివరి విడత ఎన్నికల పోలింగ్ ను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం మూడో విడత ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ కు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన ఉట్కూరు, మక్తల్ డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ సెంటర్లను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో తొలి, రెండో విడత ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగించడంలో అధికారులు, పోలింగ్ సిబ్బంది కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. అయితే చివరి దశలో ఎన్నికల పోలింగ్ జరిగే ఊట్కూరు మక్తల్, మాగనూరు, కృష్ణా నర్వ మండలాల పరిధిలో ఇటీవల జరిగిన రెండు విడతల పోలింగ్ బూత్ ల కంటే ఎక్కువ ఉన్నాయని, పోలింగ్ సిబ్బంది కూడా ఎక్కువగా నే ఉన్నారని, బుధవారం జరిగే పోలింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. పోలింగ్ సామాగ్రి తీసుకున్న వెంటనే ముందుగా పీవోలు , ఓపివోలుబ్యాలెట్ పత్రాలను సరి చూసుకోవాలని, చెక్ లిస్టు లో ఉన్న సామాగ్రి అంతా ఉందో లేదో ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాలని సూచించారు. ఇతర జిల్లాలలో బ్యాలెట్ పత్రాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, మన జిల్లాలో అలాంటి పొరపాటు జరగకుండా సిబ్బంది జాగ్రత్తగా పోటీలో ఉన్న అభ్యర్థులకు సరిపడా గుర్తులు ఉన్నాయా లేదా సరిగ్గా చెక్ చేసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఆమె పరిశీలించి, సామగ్రి పంపిణీ ప్రక్రియ సక్రమంగా సాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని, ఎన్నికల సిబ్బంది లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు, డిస్ట్రిబ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.పోలింగ్ సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, విధులకు హాజరై ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తేనే స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఫేస్ 1,2 ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని మూడో విడతల్లో జరిగే ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరుగుతాయని తెలిపారు. జిల్లాలోని కృష్ణ మాగనూరు మక్తల్ నర్వ ఊట్కూరు మండలాలలో జరిగే సర్పంచు వార్డు మెంబర్లు ఎన్నికకు ప్రణాళిక బద్ధంగా రూట్ మ్యాప్ తయారుచేసినట్లు తెలిపారు. కృష్ణాలో 21847 మాగనూరులో 19145 మక్తల్ లో 43,701 నర్వలో 26,175 ఊట్కూరులో 41,780 మొత్తం 1,52,648 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.పిఓఓపిఓ లు 25 86 మంది 32 మంది జోనల్ ఆఫీసర్లు 29 మంది రోడ్డు ఆఫీసర్లు నియమించినట్లు జిల్లాలో 52 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు 1083 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని ఆమె వెల్లడించారు.

# గ్రామానికి పెద్దదిక్కు.. సర్పంచ్!

- అభివృద్ధి నుంచి పరిపాలన వరకూ కీలక బాధ్యతలు



**రాయపోల్, డిసెంబర్ 16 :**ప్రభుత్వ అధికారులకు, గ్రామీణ సమాజానికి మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం సర్పంచ్ బాధ్యత. ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణలో పాత్ర వహించడం, గ్రామాభివృద్ధి అధికారుల నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరించడం కూడా విధుల్లో భాగమే.గ్రామ అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో సర్పంచ్ కీలకంగా వ్యవహరిస్తారు. పంచాయతీకి వచ్చే నిధుల వినియోగంపై పర్యవేక్షణతో పాటు వంద శాతం పన్ను వసూలు లక్ష్యంగా కృషి చేయాల్సి ఉంటుంది.త్వరలో గ్రామపంచాయతీ పాలక వర్గాలు కొలువుదీరనున్న నేపథ్యంలో సర్పంచ్ పాత్రపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది.గ్రామ పరిపాలనకు కేంద్రబిందువుగా నిలిచే సర్పంచ్‌కు విస్తృతమైన అధికారాలు, బాధ్యతలు ఉంటాయి.అదేవిధంగా గ్రామపంచాయతీ సభ్యుల అర్హతలు, ఖాళీల విషయాలను జిల్లా పరిషత్ అధికారులకు తెలియజేయడం, మండల పరిషత్ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితులుగా హాజరై గ్రామ ప్రయోజనాలను ప్రతినిధ్యం వహించడం సర్పంచ్ అధికార పరిధిలోకి వస్తుంది.గ్రామపంచాయతీ సమావేశాలకు అధ్యక్షత వహిస్తూ, సభ్యులు తీసుకున్న తీర్మానాలను అమలు చేయడం సర్పంచ్ ప్రధాన కర్తవ్యం.పంచాయతీ కార్యనిర్వాహక అధికారి పనితీరును పర్యవేక్షిస్తూ, కార్యాలయ వ్యవహారాలు సక్రమంగా సాగేందుకు చర్యలు తీసుకోవాలి.గ్రామ అభివృద్ధి, ప్రజాపాలన పటిష్టతలో సర్పంచ్ పాత్ర అత్యంత కీలకమని అధికారులు పేర్కొంటున్నారు.

# మక్తల్ పట్టణంలో పారిశుధ్ధ్య పనులను పర్యవేక్షించిన ట్రైనీ కలెక్టర్



**మక్తల్ మున్సిపల్,డిసెంబర్,16(సమయం న్యూస్) :** మక్తల్ పట్టణంలోని పలు వార్డులలో కొనసాగుతున్న పారిశుధ్ధ్య పనులను ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మంగళ వారం ఉదయం పర్యవేక్షించారు. సోమవారం మక్తల్ మున్సిపాలిటీ కమిషనర్ గా ట్రైనీ కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన విషయం విదితమే. కాగా మూడు వారాలపాటు ట్రైనీ కలెక్టర్ మక్తల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అందులో భాగంగానే సోమవారం కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయన మంగళవారమే కర్తవ్య నిర్వహణలో తనదైన శైలిలో ముందడుగు వేశారు. మంగళవారం ఉదయమే మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రాంతంలో పర్యటించి పారిశుధ్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముగురు కాలువల శుభ్రం, చెత్త సేకరణ,అంతర్గత రహదారుల పరిశుభ్రత పనులను చూసి, పారిశుధ్ధ కార్మికులకు పలు సూచనలు చేశారు. పట్టణంలోని ప్రతీ వార్డులో పరిశుభ్రత పనులు మెరుగు పరచాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన మక్తల్ పట్టణంగా మార్చడానికి పట్టణ ప్రజల సహకారం అవసరం అని ఆయన తెలిపారు. మన ఇంటి వరకు పరిశుభ్రంగా ఉంటే చాలు అనే దోరణి వీడి, నా ఇల్లు, నా పరిసరాలు, నా వార్డు, నా పట్టణం పరి శుభ్రంగా ఉండాలని ప్రజలు భావించినప్పుడే మార్పు వస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్ పెక్టర్,జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.

# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- ఎస్పీ రోహిత్ రాజు




**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్16( సమయం న్యూస్) :** జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా రోహిత్ రాజు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మూడో విడుతలో సమస్యాత్మక,సెన్సిటివ్,హైపర్ సెన్సిటివ్,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలింగ్ సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గొడవలు,సృష్టించినా ఎట్టి పరిస్థితుల్లో వారిని వదిలే ప్రసక్తే లేదని,వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.ఎన్నికల సమయంలో కేసులు నమోదయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. జిల్లా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఊరేగింపులకు,ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం,డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని తెలియజేశారు.మూడో విడుతలో మొత్తం 249 పోలింగ్ స్థానాలలోని 1288 పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1288 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-619, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-134,అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు-168,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు-184,మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు-183 లను గుర్తించినట్లు తెలిపారు.

## మూడో విడత ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా

- అదనపు బలగాల మొహరింపు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS




**నారాయణపేట, డిసెంబర్,16 (సమయం న్యూస్) :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మక్తల్, ఉట్కూర్, మాగనూర్, కృష్ణ, నర్వ మండలాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహిం చేందుకు పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ నుండి ప్రత్యేక పోలీసు బలగాలు 05 ప్లాటూన్లు (150 మంది) పోలీసులు జిల్లాకు చేరుకున్నాయని ఎస్పీ తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించడం, సెక్టార్ ఆఫీసర్లు, మొబైల్ పార్టీలు, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సమయంలో నిరంతర గస్తీ, పికెటింగ్, నిఘా కెమెరాల పర్యవేక్షణతో పాటు ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా సమాచారం సేకరణ కొనసాగుతుందని ఎస్పీ వివరించారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినా, అల్లర్లు సృష్టించాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో ఎన్నికలు ఇన్సిడెంట్ ఫ్రీగా, శాంతియుతంగా నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ స్పష్టం చేశారు.

## జిల్లాలో 3వ విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల డిసెంబర్ 16,( సమయం న్యూస్).:** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న 3వ విడత ఎన్నికల కొరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి, రెండు విడతల ఎన్నికలను అధికారుల సమన్వయంతో జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ క్రమంలో 3వ విడత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, ఫలితాల వెల్లడి అనంతరం ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు. 3వ విడత ఎన్నికలలో భాగంగా జిల్లాలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఇందులో 102 గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానాలకు గాను 390 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలు ఏకగ్రీవం కాగా 98 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. 868 వార్డు సభ్యుల స్థానాలకు గాను 1 వేయి 905 నామినేషన్లు వచ్చాయని, 4 స్థానాలలో నామినేషన్లు రాకపోవడం / సరైన నామినేషన్లు సమర్పించకపోవడం మినహాయించి 153 స్థానాలు ఏకగ్రీవం కాగా 711 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికలలో 52 వేల 810 మంది పురుషులు, 54 వేల 75 మంది మహిళలు, 4 మంది ఇతరులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా, నిస్పక్షపాతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

# సజావుగా ఎన్నికల నిర్వహణ చెక్ లిస్ట్ చూసుకోవాలి.

- జిల్లా సాధారణ ఎన్నికల అధికారి, షేక్ యాస్మిన్ బాషా



**పరిగి మండలం, డిసెంబర్,16(సమయం న్యూస్) :** సజావుగా ఎన్నికల నిర్వహణ చెక్ లిస్ట్ చూసుకోవాలి, జిల్లా సాధారణ ఎన్నికల అధికారి, షేక్ యాస్మిన్ బాష అన్నారు. బుధవారం జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా సాధారణ ఎన్నికల అధికారిషేక్ యాస్మిన్ బాష తెలిపారు .మంగళవారం పరిగి మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు.బుధవారం జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను ,జిల్లా సాదారణ ఎన్నికల అధికారి యాస్మిన్ భాష క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణి ని పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి... పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ ని చెక్ చేశారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పా ట్లను అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారి గా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. బ్యాలెట్ పత్రాలు, బాక్స్ లు జాగ్రత్త గా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రి బ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాల న్నారు.సిబ్బంది రాక పోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని...విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పా ర్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.రూట్లల వారీగా బస్సు లు బయలుదేరే విధంగా దగ్గరుండి పర్యవేక్షించారు.డి ఆర్ డి ఓ శ్రీనివాస్, పరిగి తహసిల్దార్ వెంకటేశ్వరి, ఎంపీడీవోలు, స్పెషల్ అధికారులు, పాల్గొన్నారు

## పేస్-3 ఎన్నికలలో భాగంగా డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, IPS



**వికారాబాద్, డిసెంబర్,16(సమయం న్యూస్) :** పేస్-3 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఈ రోజు జిల్లాలోని పలు డీఆర్‌సీ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమీక్షించే లక్ష్యంతో ఈ పర్యటన చేపట్టారు.ముఖ్యంగా కుల్కచర్ల, దోమ, పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీఆర్‌సీ కేంద్రాలలో ఎస్పీ పర్యటించారు.ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా ఎన్నికల నిర్వహణ అధికారులు మరియు పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు మరియు తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు.ఈ కీలక ప్రక్రియలన్నీ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, పటిష్టమైన భద్రత మధ్య జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు మరియు ఇతర ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, కేంద్రాలలో పటిష్టమైన పోలీస్ పహారా మరియు ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా ఏర్పాటుపై పోలీస్ అధికారులతో చర్చించి తగిన సూచనలు అందించారు.

## మూడవ విడత పోలింగ్ వివరాలు

**నిజమాబాద్ డిసెంబర్16( సమయం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్లోని ఆలూర్, ఆర్మూర్, బాల్కొండ, భీమ్గల్, డొంకేశ్వర్, కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాల పరిధిలో గల గ్రామాలలో...పోలింగ్ తేదీ : 17.12.2025సమయం : ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు

మొత్తం సర్పంచ్ స్థానాలు : 165
ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ స్థానాలు : 19
ఎన్నికలు జరుగనున్న సర్పంచ్ స్థానాలు : 146
పోటీలో ఉన్న అభ్యర్థులు : 562
మొత్తం వార్డు స్థానాలు : 1620
నామినేషన్లు దాఖలు కాని వార్డు స్థానాలు : 0
ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు స్థానాలు : 490
ఎన్నికలు జరుగనున్న వార్డు స్థానాలు : 1130
అభ్యర్థులు : 3382
ఓటర్ల సంఖ్య : 3,06,795
పోలింగ్ కేంద్రాలు : 1490
ఓట్ల లెక్కింపు : మధ్యాహ్నం 2 గం. నుంచి ప్రారంభం
పీవోలు : 1490
ఓపీవోలు : 2278
సిబ్బంది తరలింపునకు రూట్లు : 38
మైక్రో అబ్జర్వర్లు : 58
జోనల్ అధికారులు : 38
వెబ్ క్యాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు : 51

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు రండి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించిన భద్రాచలం ఆలయ ఈవో



**కొత్తగూడెం డిసెంబర్16( సమయం న్యూస్).::** ఈనెల 29, 30 తేదీల్లో భద్రాచలంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌కు మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో ఆలయ ఈఓ దామోదర్ రావు, న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను సన్మానించారు.అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.భక్తులకు తాగునీరు, వసతి, వైద్య సేవలు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను భక్తులు మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించిన ఎలక్షన్ అబ్జర్వర్



**నిజామాబాద్, డిసెంబర్ 16( సమయం న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాంప్రసాద్ లాల్ మంగళవారం పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, తుది విడత ఓటింగ్ నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏర్గట్ల, కమ్మర్పల్లి, మోర్తాడ్, వేల్పూర్, భీమ్గల్ తదితర చోట్ల పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, బుధవారం నాటి పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను గమనించారు. రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



## జాతీయ వేదికపై తెలంగాణ బాలికల సత్తా

**హైదరాబాద్, క్రీడా ప్రతినిధి:**37వ సబ్‌జూనియర్ (అండర్-13) జాతీయ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2025లో తెలంగాణ బాలికలు అద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయ వేదికపై తమ సత్తాను చాటారు. అండర్-13 బాలికల డబుల్స్ విభాగంలో రాష్ట్ర జట్టు ఏకంగా మూడు పతకాలు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ పోటీల్లో దియా ఆనంద్-అబ్బా జాధవ్ జోడీ బంగారు పతకం కైవసం చేసుకోగా, ప్రొడుతూర్ అన్య-కైరా జోడీ వెండి పతకం సాధించింది. ల్యోష్య-మనస్విని జోడీ కాంస్య పతకంతో నిలిచి తెలంగాణకు మరింత గౌరవం తీసుకొచ్చింది. ఈ ఘన విజయంపై ప్రముఖ భారత్ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్‌తో పాటు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు, కోచింగ్ సిబ్బంది క్రీడాకారిణులను అభినందించారు. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం రాష్ట్ర బ్యాడ్మింటన్ అభివృద్ధికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అకాడమీల్లో అందుతున్న నాణ్యమైన శిక్షణ, క్రమశిక్షణతో కూడిన సాధన వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని కోచ్‌లు తెలిపారు. క్రీడాకారిణుల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభపై ఆనందం వ్యక్తం చేస్తూ శిక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ఈ బాలికలు జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయ వేదికలపై కూడా మరిన్ని విజయాలు సాధించాలని క్రీడా వర్గాలు ఆకాంక్షించాయి. ఈ విజయం రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు.

## బాల వివాహ ముక్తి భారత్ పైన అవగాహన



**కరీంనగర్ డిసెంబర్16( సమయం న్యూస్) :** ఖరనగడ్డ ప్రభుత్వ పాఠశాలలలో బాల వివాహ ముక్తి భారత్ పైన అవగాహన కల్పిస్తున్న డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దుర్దన పర్వీన్ గారు, సిబ్బంది నాయిని స్వప్న, పాఠశాల హెడ్ మాస్టర్ నంది శ్రీనివాస్ గారు, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. చట్టబద్ధంగా అమ్మాయి వివాహ వయస్సు 18, అబ్బాయి వివాహ వయస్సు 21 ఏళ్ల తర్వాత మాత్రమే పెళ్లి చేసుకోవాలని అని లేదంటే

చట్టపరంగా ఎదురయ్యే సమస్యలు, ఆరోగ్య పరంగా ఎదురయ్యే సమస్యలు గురించి వివరించి, ఎక్కడైనా చైల్డ్ మ్యారేజ్ జరిగితే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కి సమాచారం అందించడం అందరి బాధ్యత అని తెలియజేశారు.

## పేస్-3 ఎన్నికలలో భాగంగా డీఆర్‌సీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా





**వికారాబాద్, డిసెంబర్,16(సమయం న్యూస్) :** పేస్-3 ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ మంగళవారం జిల్లాలోని పలు డీఆర్‌సీ కేంద్రాలను సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పకడ్బందీ ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమీక్షించే లక్ష్యంతో ఈ పర్యటన చేపట్టారు. ముఖ్యంగా కుల్కచర్ల, దోమ, పరిగి పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీఆర్‌సీ కేంద్రాలలో ఎస్పీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా ఎన్నికల నిర్వహణ అధికారులు మరియు పోలీస్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. బ్యాలెట్ బాక్సుల పంపిణీ, తరలింపు మరియు తిరిగి భద్రపరిచే ప్రక్రియలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కీలక ప్రక్రియలన్నీ ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, పటిష్టమైన భద్రత మధ్య జరిగేలా చూడాలని పోలీస్ అధికారులకు మరియు ఇతర ఎన్నికల సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రవాణా మార్గాలలో బందోబస్తు, కేంద్రాలలో పటిష్టమైన పోలీస్ పహారా మరియు ఎన్నికల సామాగ్రి భద్రతపై నిఘా ఏర్పాటుపై పోలీస్ అధికారులతో చర్చించి తగిన సూచనలు అందించారు.



బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళ వారం నిర్వహించిన పరకాల నియోజక వర్గ పరిధి లో గల డివిజన్ లలో (15,16,17) చేపట్టి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు శానిటేషన్ టౌన్ ప్లానింగ్ తదితర అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశం లో స్థానిక పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమీక్షించిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి....

## చివరి దఫా పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన



**కరీంనగర్ డిసెంబర్16( సమయం న్యూస్).** మూడవ(చివరి)విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 17న చివరి విడత పోలింగ్ జరగనుంది. జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, వి.సైదాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. హుజురాబాద్ మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జమ్మికుంట మండలానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇల్లందకుంట మండలానికి సంబంధించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. చివరి దశ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రమేష్ బాబు ఉన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను సందర్శించి పోలింగ్ సామాగ్రి పంపిణీ

- పర్యవేక్షణ చేసిన కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ డిసెంబర్16( సమయం న్యూస్) :** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగు తున్న మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను మంగళవారం సందర్శించి పోలింగ్ సామాగ్రి పంపిణీని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయేందిర బోయి పర్యవేక్షించారు. జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి బాలానగర్, జడ్చర్ల, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట్, మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ విధానం, రవాణా ఏర్పాట్లు, తదితర అంశాలను ఆమె సమీక్షించారు. బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. జోన్ వారిగా, రూట్ వారిగా కౌంటర్లు ఏర్పాటు చేశారా, పోలింగ్ సిబ్బంది రిసెప్షన్‌కు ప్రత్యేక కౌంటర్లు ఉన్నాయా, పీఓలు, ఓపీఓల హాజరు, రిపోర్ట్ చేసిన సమయం సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్చర్ల మండల కేంద్రంలోని బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి. జానకి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు. అక్కడ పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను సవివరంగా పరిశీలించారు.

తదుపరి అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. భూత్పూర్, మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్‌తో కలిసి పరిశీలించారు. మూసాపేట మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. రూట్ వారిగా పోలింగ్ సిబ్బందిని తరలించేందుకు తగిన సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేశారా అనే విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల సిబ్బందికి పలు సూచనలు చేశారు.,రూట్ వారిగా బస్సులు ఏర్పాటు చేసి ఆయా పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఓలు పోలింగ్ సామాగ్రి స్వీకరించే సమయంలో అందిన మెటీరియల్ చెక్ లిస్ట్ ప్రకారం చెక్ చేసుకోవాలని, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బ్యాలెట్ బాక్సులు సరిగా పనిచేస్తున్నాయా లేదా పరీక్షించుకోవాలని, బ్యాలెట్ పేపర్లపై ఉన్న గుర్తులను ఫారం-9లోని పోటీ అభ్యర్థుల వివరాలతో సరిపోల్చుకోవాలని సూచించారు. చిన్న తప్పిదం జరిగినా దానికి పీఓ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సామాగ్రి స్వీకరించిన అనంతరం పి. ఓ.లు, ఓ.పి ఓ లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేడు (డిసెంబర్ 17 ) న పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారులుఎం.పి.డి. ఓ,తహశీల్దార్ లు, ఎం.ఈ.ఓ.లు తదితరులు ఉన్నారు

## ఎన్నికల నేపథ్యంలో కఠిన ఆంక్షలు

- సెక్షన్ 163 అమలు- ప్రశాంత ఎన్నికలే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ డిసెంబర్16( సమయం న్యూస్).:** గ్రామ పంచాయతీలకు నిర్వహించనున్న రెండవ సాధారణ ఎన్నికలు%-%2025ను శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా భారతీయ నాగరిక్ సురక్ష సంహిత%-%2023లోని సెక్షన్ 163 ను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ మేరకు ఆదిలాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీలకు మూడవ దశ పోలింగ్‌ను డిసెంబర్ 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమై, పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు.

### పోలింగ్, కౌంటింగ్ వరకూ ఆంక్షలు

ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగేందుకు డిసెంబర్ 16 సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 18 ఉదయం 10 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని కలెక్టర్ వివరించారు.

### సమావేశాలు, ప్రచారాలపై నిషేధం

ఎన్నికల సమయంలో చట్టవిరుద్ధ సమావేశాలు, బహిరంగ సభలు, ఊరేగింపులు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సినిమా, టెలివిజన్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదని, ప్రజలను ఆకర్షించే ఉద్దేశంతో సంగీత కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు, నాటక ప్రదర్శనల ద్వారా ప్రచారం నిషిద్ధమని తెలిపారు.

### మద్యం, వాహనాలపై నియంత్రణ

ఎన్నికల దృష్ట్యా మద్యం విక్రయం, రవాణా, వినియోగంపై ఎక్సైజ్ చట్టం ప్రకారం ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. అలాగే ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వాహనాలు ఏర్పాటు చేయడం నేరమని స్పష్టం చేశారు.

### పోలింగ్ కేంద్రాల వద్ద నిషేధాలు

పోలింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం, మొబైల్ ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్ల వినియోగం, ఆయుధాలతో సంచారం, అనధికార వాహనాల వినియోగం పూర్తిగా నిషేధించబడుతాయని కలెక్టర్ హెచ్చరించారు. ఏ పోలింగ్ ప్రాంతంలోనైనా ఐదుగురికి మించి గుమిగూడడంపై నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు. గ్రామ పంచాయతీల మూడవ దశ పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు ప్రశాంతంగా సాగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికల సమయంలో పూర్తి సహకారం అందించి ప్రజాస్వామ్య విజయానికి తోడ్పడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

- ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట,డిసెంబర్,16(సమయం న్యూస్) :** మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5 మండలాల( ఉట్కూరు, మక్తల్ ,మాగనూరు, కృష్ణా, నర్వ)పరిధిలో సర్పంచ్ స్థానాలకు, వార్డ్ మెంబర్ స్థానాలకు మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలలో పిఒ, ఓపిఓ లతో ఎన్నికలను నిర్వహిస్తున్నామన్నారు. భద్రత, మౌలిక సదుపాయాలు, శాంతియుత వాతావరణం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటల నుండి. మధ్యాహ్నం 1 గంట వరకే జరుగుతుందని కాబట్టి ఓటర్లు నిర్దేశించిన సమయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం సరిగ్గా 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఆమె తెలిపారు.

# పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 63 పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు
- పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించాలి
- విద్యార్థులకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, డిసెంబర్-16:( సమయం న్యూస్) :** పూర్వ ప్రాథమిక విద్యతో పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం పెద్దపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాంశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిల్లలకు ఏకరూప దుస్తులు, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిల్లలకు బలమైన పునాది అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసిందని, ఇక్కడ చదువుతున్న పిల్లలకు యూనిఫామ్, లెర్నింగ్ మెటీరియల్, ఆట వస్తువులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు క్రమము తప్పకుండా పాఠశాలలకు పంపించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్వ ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని, ఈ దశలో అందించే విద్య ఆటలు అభ్యాస సామాగ్రి పిల్లల సర్వతో ముఖ అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 58 పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం మంజూరు చేసిందని, వీటికి అదనంగా మరో 5 పీఎం శ్రీ పూర్వ ప్రాథమిక పాఠశాలలు పనిచేస్తున్నాయని, జిల్లాలు మొత్తం పూర్వ ప్రాథమిక పాఠశాలలో 720 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించడమే కాకుండా పాఠశాలల పట్ల తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించేలా ప్రభుత్వం పని చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాల పల్లి డిసెంబర్16( సమయం న్యూస్). :** జిల్లాలో కాటారం, మల్హర్, మహదేవపూర్, మహా ముత్తారం మండలాల్లో మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుండి.మధ్యాహ్నం వంటి గంట వరకే జరుగుతుందని కాబట్టి ఓటర్లు నిర్దేశించిన సమయంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. మూడో దశలో మెత్తం 81 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు నిర్వహణకు 696 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 98,052 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకో నున్నారని,వారిలో పురుషులు 47,674 మంది, మహిళలు 50,368 మంది ఇతరులు10 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈ దశలో 3 గ్రామ పంచాయతీలు,126 వార్డులు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు 296 మంది, వార్డు సభ్యులకు 1,347 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. పోలింగ్ నిర్వహణకు 1,887 మంది పోలింగ్ సిబ్బంది పాల్గొంటు న్నారని వారిలో పోలింగ్ అధికారులు 835, సహాయ పోలింగ్ అధికారులు 1052 మంది ఉన్నారని పేర్కొన్నారు. అదనంగా 15 మంది జోనల్ అధికారులు, 30 మంది రూట్ అధికారులు, 32 మంది మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రిటికల్, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు 35 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల కార్యాలయంనకు అనుసంధానం చేయడం ద్వారా నిశిత పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణ కోసం అవసరమైన 825 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయగా, భద్రత, మౌలిక సదుపాయాలు, శాంతియుత వాతావరణం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంటుందని ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని సూచించారు.

# బాన్సువాడ నియోజకవర్గంలో మూడవ విడతలోనూ కాంగ్రెస్ మద్దతుదారులదే విజయం

- కాసుల బాలరాజు

**బాన్సువాడ, డిసెంబర్ 16 (సమయం న్యూస్):** బాన్సువాడ నియోజకవర్గంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే ఘన విజయం సాధించబోతున్నారని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు ఎంత బలంగా ఉందో స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో మొదటి విడతలో మొత్తం 80 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగగా, వాటిలో 66 స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు ఘన విజయం సాధించారని తెలిపారు. ఇది దాదాపు 80 శాతం విజయం అని ఆయన వివరించారు. అదే సమయంలో 8 స్థానాల్లో రెబల్ అభ్యర్థులు గెలుపొందారని, 4 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు, 2 స్థానాల్లో తెరాస మద్దతుదారులు విజయం సాధించినట్లు చెప్పారు. ఈ ఫలితాలు మొత్తం మీద కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. జిల్లా వ్యాప్తంగా కూడా బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి బలమైన కంచుకోటగా నిలిచిందని కాసుల బాలరాజు తెలిపారు. బీజేపీ, తెరాస పార్టీల ప్రభావం ఈ నియోజకవర్గంలో గణనీయంగా తగ్గిందని ఆయన అన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని చూసే ఓటు వేస్తున్నారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు గ్రామీణ ప్రజలు పూర్తి మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల అభివృద్ధి వేగంగా జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కూడా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని ఆయన అన్నారు. అభివృద్ధే ఎజెండాగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ దగ్గరికే చివరికి అందరూ వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో కూడా మొదటి విడతలానే ఫలితాలు పునరావృత మవుతా యని కాసుల బాలరాజు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే మెజారిటీ స్థానాల్లో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయాలు కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసం, అభిమానాన్ని చాటుతున్నాయని ఆయన అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్న పార్టీగా కాంగ్రెస్ ముందుంటుందని చెప్పారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మక్తల్ పట్టణంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన ట్రైనీ కలెక్టర్





**మక్తల్ డిసెంబర్16( సమయం న్యూస్) :** మక్తల్ పట్టణంలోని పలు వార్డులలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మంగళ వారం ఉదయం పర్యవేక్షించారు. సోమవారం మక్తల్ మున్సిపాలిటీ కమిషనర్ గా ట్రైనీ కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన విషయం విదితమే. కాగా మూడు వారాలపాటు ట్రైనీ కలెక్టర్ మక్తల్ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. అందులో భాగంగానే సోమవారం కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఆయన మంగళవారమే కర్తవ్య నిర్వహణలో తనదైన శైలిలో ముందడుగు వేశారు. మంగళవారం ఉదయమే మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముగురు కాలువల శుభ్రం, చెత్త సేకరణ,అంతర్గత రహదారుల పరిశుభ్రత పనులను చూసి, పారిశుద్ధ కార్మికులకు పలు సూచనలు చేశారు. పట్టణంలోని ప్రతీ వార్డులో పరిశుభ్రత పనులు మెరుగు పరచాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన మక్తల్ పట్టణంగా మార్చడానికి పట్టణ ప్రజల సహకారం అవసరం అని ఆయన తెలిపారు. మన ఇంటి వరకు పరిశుభ్రంగా ఉంటే చాలు అనే దోరణి వీడి, నా ఇల్లు, నా పరిసరాలు, నా వార్డు, నా పట్టణం పరి శుభ్రంగా ఉండాలని ప్రజలు భావించినప్పుడే మార్పు వస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమం లో శానిటరీ ఇన్స్ పెక్టర్,జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్ ప్లే గ్రౌండ్, ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి





**పరిగి మున్సిపల్, (మం)సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం 5వ వార్డులోని తిరుమల కాలనిలో పార్కు స్థలంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన చిల్డ్రన్ ప్లే గ్రౌండ్, ఓపెన్ జిమ్‌ను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ... పిల్లల శారీరక-మానసిక వికాసంతో పాటు యువత, వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు ఇలాంటి సౌకర్యాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యమని అన్నారు.




వాట్సాప్‌లో జిల్లా కలెక్టర్ ఫోటోను ఉపయోగించి డబ్బులు పంపాలని కోరుతూ నకిలీ సందేశాలు పంపిస్తున్న ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. తన ఫోటోను ప్రొఫైల్‌గా పెట్టుకొని కొందరు దుండగులు వివిధ వ్యక్తులకు, అధికారులకు వాట్సాప్ సందేశాలు పంపి డబ్బులు పంపించాలని అడుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి సందేశాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని, ఎలాంటి లావాదేవీలు చేయవద్దని ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టర్ పేరు, ఫోటో లేదా హెూదాను ఉపయోగించి వచ్చే సందేశాలు నకిలీవని, తన తరపున వ్యక్తిగతంగా గానీ, వాట్సాప్ ద్వారా గానీ డబ్బులు అడగబోనని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి నకిలీ మెసేజీలు అందిన వెంటనే సంబంధిత వాట్సాప్ నంబర్లను బ్లాక్ చేయాలని, సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్16( సమయం న్యూస్) :** అడ్డాకల్, బాలా నగర్,భూత్పూర్,జడ్చర్ల,మూసాపేట మండలాల్లో గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు,వార్డ్ సభ్యులకు నేడు (డిసెంబర్ 17) పోలింగ్మొత్తం 133 జి.పి.లు,1152 వార్డ్ సభ్యులకు గాను 10 సర్పంచ్ లు,231 వార్డ్ లు ఏకగ్రీవం,జడ్చర్ల మండలం లో ఒక జీరో నామినేషన్,7 వార్డ్ సభ్యులకు జీరో నామినేషన్(జడ్చర్ల మండలం) పోను

122. సర్పంచ్ లు,914 వార్డ్ సభ్యులకు ఎన్నికలు జరుగనున్నాయి

133 రిటర్నింగ్ అధికారులు,13 రిజర్వ్ తో కలిపి మొత్తం 146 మంది రిటర్నింగ్ అధికారులు

సర్పంచ్ లకు ఏకగ్రీవం తో కలిపి440 మంది అభ్యర్థులు,వార్డ్ సభ్యులు2584 మంది పోటీలో ఉన్నారు

20 శాతం రిజర్వ్ తో కలిపి 3005 మంది పి. ఓ.లు, ఓ.పి. ఓ.లు

పి. ఓ.లు 2310, ఓ.పి. ఓ.లు 3386 మంది అందుబాటులో ఉన్నారు

28 జోన్ లకు రిజర్వ్ తో కలిపి 32 మంది జోనల్ అధికారులు

ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్

మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభం

పోలింగ్ రోజున (డిసెంబర్ 17) న పోలింగ్ ,సర్పంచ్,వార్డ్ సభ్యులు ఎన్నిక,ఉప సర్పంచ్ ఎన్నిక

1152 పోలింగ్ కేంద్రాలకు

రిజర్వ్ తో కలిపి 1551 బ్యాలెట్ బాక్స్ లు

కౌంటింగ్ ప్రక్రియ వీడియో గ్రఫీ,క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్,మైక్రో ఆబ్జర్వర్ లు ఏర్పాటు

# ఖమ్మం మధ్య గేటు వద్ద ఆర్వోబికి గ్రీన్ సిగ్నల్

- భూ సేకరణ కోసం వేచి చూస్తున్నాం
- రాష్ట్ర ప్రభుత్వం వెంటపడుతున్నాం
- రాగానే పనులు మొదలు పెడతాం
- ఎంపీ వద్దిరాజు వినతికి రైల్వే అధికారుల స్పందన

**ఖమ్మం, డిసెంబర్, 16: ( సమయం న్యూస్). :** ఖమ్మం నగరంలో రెండు ప్రధాన వ్యాపార కూడళ్లు గాంధీ చౌక్, కమాన్ బజార్లను కలిపే మధ్యగేటు వద్ద రైల్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి) నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే అందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసి, తమ అప్పగిస్తే అక్కడ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ స్పష్టం చేశారు. ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల కోరిక మేరకు మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మాణం కోరుతూ.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రైల్వే జీఎం కు గత నెలలో ఓ వినతిపత్రం అందజేశారు. ఆ మేరకు రైల్వే జీఎం స్పందించి ఆయకు ప్రత్యుత్తరం రాశారు. ఖమ్మం - పందిళ్ళపల్లి మధ్యలో 104 లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీని పూర్తిగా కేంద్ర నిధులతో నిర్మించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆర్వోబినిర్మాణం భూ సేకరణ అంశంతో ముడిపడి ఉన్నందున, అందుకు సంబంధించిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి తమకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు రైల్వే జీఎం తెలియజేశారు. ఈ అంశం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెడతామని దక్షిణ మధ్య రైల్వే జీఎం శ్రీవాస్తవ తన లేఖలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు స్పష్టం చేశారు.

# చివరి దశ ఎన్నికలు కూడా సమర్ధవంతంగా నిర్వహించాలి

- ఊట్కూరు,మక్తల్ డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్.

**ఉట్నూర్/ ముక్తల్ డిసెంబర్16( సమయం న్యూస్).:** ల్లాలో తొలి, రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను విజయవంతంగా ముగించినట్లే చివరి విడత ఎన్నికల పోలింగ్ ను కూడా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం మూడో విడత ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ కు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన ఉట్కూరు, మక్తల్ డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ సెంటర్లను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో తొలి, రెండో విడత ఎన్నికల పోలింగ్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగించడంలో అధికారులు, పోలింగ్ సిబ్బంది కృషి అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. అయితే చివరి దశలో ఎన్నికల పోలింగ్ జరిగే ఊట్కూరు మక్తల్, మాగనూరు, కృష్ణా నర్వ మండలాల పరిధిలో ఇటీవల జరిగిన రెండు విడతల పోలింగ్ బూత్ ల కంటే ఎక్కువ ఉన్నాయని, పోలింగ్ సిబ్బంది కూడా ఎక్కువగా నే ఉన్నారని, బుధవారం జరిగే పోలింగ్ లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని, ఎన్నికల సిబ్బంది లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు, డిస్ట్రిబ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తేనే స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఫేస్ 1,2 ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని మూడో విడతల్లో జరిగే ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరుగుతాయని తెలిపారు. జిల్లాలోని కృష్ణ మాగనూరు మక్తల్ నర్వ ఊట్కూరు మండలాలలో జరిగే సర్పంచు వార్డు మెంబర్లు ఎన్నికకు ప్రణాళిక బద్ధంగా రూట్ మ్యాప్ తయారుచేసినట్లు తెలిపారు. కృష్ణాలో 21847 మాగనూరులో 19145 మక్తల్ లో 43,701 నర్వలో 26,175 ఊట్కూరులో 41,780 మొత్తం 1,52,648 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పిఓపిఓ లు 25 86 మంది 32 మంది జోనల్ ఆఫీసర్లు 29 మంది రోడ్డు ఆఫీసర్లు నియమించినట్లు జిల్లాలో 52 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు 1083 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని ఆమె వెల్లడించారు.

## 3 వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్ల పూర్తి.

**కామారెడ్డి డిసెంబర్16( సమయం న్యూస్) :** ఈ సందర్భంగా బుధవారం 17 వ తేదీన జరగనున్న పోలింగ్ బాన్సువాడ, బిచ్కుంద, బీర్కూర్, డోంగ్లి, జుక్కల్, మద్నూర్, నస్రుల్లబాద్, పెద్ద కోడ్ పగల్ మండలాల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మూడవ విడత ఎన్నికలు బుధవారం డిసెంబర్ 17వ తేదీన మాక్ పోల్ అనంతరం ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా బాన్సువాడ డివిజన్ లో
వార్డ్స్ మొత్తం 1482
బాన్సువాడ లో వార్డ్స్ 222
బిచ్కుంద 204
బీర్కూర్ 114
డోంగ్లి 116
జుక్కల్. 270
మద్నూర్ 194
నస్రుల్లబాద్ 164
పెద్ద కోడ్ పగల్. 198
ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులు. 449
పోలింగ్ జరిగే
వార్డులసంఖ్య 1020
No valid. 13
%పోటీ చేసే అభ్యర్థుల
సంఖ్య. 2790
గ్రామ పంచాయతీలు మొత్తం. 168
బాన్సువాడలో 25
బిచ్కుంద 23
బీర్కూర్ 13
డోంగ్లి 13
జుక్కల్. 30
మద్నూర్ 21
నస్రుల్లబాద్ 19
పెద్ద కోడ్ పగల్. 24
ఏకగ్రీవంగాఎన్నికైన
సర్పంచ్ లు 26
పోలింగ్ జరిగే. 142
పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య. 462
ఉదయం 7 గంటల కు పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం
1.00 గంటకు ముగింపు కౌంటింగ్ 2.00 గంటలకు ప్రారంభం

# రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపో మానుకోటలోనే ఏర్పాటు చేయాలి

- భారీ ర్యాలీ, మానవహారం
- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అఖిలపక్ష కమిటీ,
- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్.

**మహబూబాబాద్ డిసెంబర్16( సమయం న్యూస్) :** రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను మానుకోట (మహబూబాబాద్)లోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ( డిసెంబర్ 16, 2025) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అఖిలపక్ష కమిటీ మరియు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ డిమాండ్‌ను బలంగా వినిపించేందుకు వివేకానంద సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు.

ర్యాలీ ముఖ్యాంశాలు... రైల్వే మెగా మెయింటెనెన్స్ డిపోను మానుకోట నుండి వేరే జిల్లాకు తరలించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నాయకులు నినదించారు.

విద్యార్థి సంఘాలు ౦ రాజకీయ పార్టీలు,కుల,ఉపాధ్యాయ సంఘాలు: ాంగ్రెస్, టిఆర్ఎస్, వడ్డెర సంఘం,రజక,సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం, ప్రైవేట్ అధ్యాపకుల సంఘం, తెలంగాణ కళాకారుల సంఘం, మేరు సంఘం వంటి ప్రముఖ విద్యార్థి సంఘాల ప్రతినిధులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మానుకోటలో ఏర్పాటు చేయాల్సిన డిపోను వేరే జిల్లాకు తరలించే ప్రయత్నం చేస్తే, తమ నిరసనలో భాగంగా "మానుకోట రాళ్లకు పని చెప్పాల్సి వస్తుంది" అంటూ ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. ఈ డిమాండ్ సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు..విద్యార్థి సంఘాలచే విద్యార్థుల మానవ హారం ఉద్యమ స్ఫూర్తితో నిర్వహణమహబూబాబాద్ కు రైల్వే మెగా మెయిన్ టేనేన్స్ డిపో సాధనకు స్థానిక కుమరంభీమ్ విగ్రహం నుండి విద్యార్థు ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో మానవహారం నిర్వహించనైనది. ఈ సందర్భంగా విద్యార్థి, డిపో సాధన కమిటీ బాధ్యులు మాట్లాడారు.దక్షిణమధ్య రైల్వే జోన్ పరిధిలోని మహబూబాబాద్ లో 908.15 కోట్ల తో మెగా మెయిన్టెనెన్స్ డిపో ఏర్పాటు చేయుటకు అక్టోబర్ లోనే ఉత్తర్వులు విడుదల చేయడం జరిగినది. ఈ డిపో లో పీరియాడికల్ ఓవర్హాలింగ్, రెగ్యులర్ ఓవర్హాలింగ్, సిక్ లైన్, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి సదుపాయాలు ఉంటాయి. దీనివలన ఈ ప్రాంతం లో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది.కావున ఈ మెగా డిపో ను వదులు కోవడానికి ఇక్కడి ప్రజలు సిద్ధంగా లేరని, రైల్వే అధికారులు తమ నివేదికలో మానుకోట డిపో ఏర్పాటుకు అనువైన ప్రాంతంగా గుర్తిం చాలి. ఇప్పటికే ఈ డిపో సాధనకు స్థానిక ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగానే ఉంది.రాజకీయంగా ఇక్కడినుండి తరలించే ప్రయత్నానాన్ని ఉద్యమ స్ఫూర్తితో అన్నీ రాజకీయ, కుల, ప్రజా, విద్యార్థి, ఇతర సంఘాలు అడ్డుకునే విదంగా ఒకే గొంతుకతో పోరాడుదామని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘాలు రాజకీయ పార్టీ లు, కాంగ్రెస్, బి ఆర్ ఎస్, సిపిఐ ఎం ల్ న్యూ డెమోక్రసీ,%ఒబూ, ్రూ జీూజ%,కుల సంఘాలు వడ్డెర సంఘం, రజక సంఘం, నాయి బ్రాహ్మణ సంఘం, ప్రైవేట్ అధ్యాపకుల సంఘం ,తెలంగాణ కళాకారుల సంఘం,మేరు సంఘాల బాధ్యులు సాధన సమితి బాధ్యులు డోలీ సత్యనారాయణ, మైసా శ్రీనివాస్,కెలోత్ సాయికుమార్ ,గుగులోతు సూర్య ప్రకాష్,పట్ల మధు,బోనగిరి మధు, నాగరాజు, ఇరుగు మనోజ్, కేలోత్ సాయి, గుగులోత్ సూర్య ప్రకాష్, ఖలీల్, ఫరీద్, గౌని ఐలయ్య, మండల వెంకన్న, ప్రేంచంద్ వ్యాస్,గుగులోత ్ బీమానాయక్, నిమ్మల శ్రీను,బోడ రమేష్, %%. కృష్ణప్రసాద్,కుమ్మరికుంట్ల నాగన్న, సంపంగి రాంచంద్రు, షేక్ జానీ, సోమా విష్ణు వర్ధన్,దుగ్గి గోపాల్, అడపా మల్లికార్జున్, దుగ్గి లింగమూర్తి, కుర్ర మహేష్, %ఎం% ఖాజా పాషా,ప్రసాద్ రమేష్, కంబాలపల్లి సత్యనారాయణ,హాలవత్ లింగ్య, సామ పాపయ్య తదితరులతో పాటుగా వందలాది విద్యార్థులు పాల్గొన్నారు











# న్యాయవాదుల 5వ రాష్ట్ర సదస్సుకు తరలి రండి

## హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ



**హన్మకొండ డిసెంబర్16( సమయం న్యూస్) :** సామాజికన్యాయం, న్యాయవాద హక్కులు, రక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్ పి ఎ) 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయడం కోసం హనుమకొండ జిల్లా న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెల 20 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు ఐ ఎల్ పి ఎ 5వ రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను మంగళవారం హనుమకొండ జిల్లా కోర్టు ఆవరణలో విడుదల చేసి వారు మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలకు రక్షణ చట్టాలున్నాయని ప్రజల హక్కుల కోసం నిరంతరం వాదించే న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం శోచనీయమని, 80 ఏండ్ల స్వాతంత్ర భారత దేశంలో ఇంకా అసమానతల సమాజం కొనసాగడం శోచనీయమని ఆయన అన్నారు. సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన ఉన్నత విద్యావంతులైన న్యాయవాదులు చైతన్యం చెందడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మహిళా సమానత్వం, ఆయా వర్గాలకు సమ న్యాయం జరగాలని న్యాయవాదులతో పాటు ప్రజలను చైతన్యం చేస్తున్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో పని చేస్తున్న ఐ ఎల్ పి ఎ మెజార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, సామాజిక న్యాయం కోసం కోర్టుల్లో వాదించే న్యాయ శాఖలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేకపోవడం వల్ల న్యాయశాఖలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి అణగారిన వర్గాలకు అవకాశం లేకుండా పోయిందని అన్నారు. న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం కల్పించడం ద్వారనే బహుజన సమాజాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని అన్నారు. సామాజిక న్యాయం కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న పోరాటంలో న్యాయవాదులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 న కొత్తగూడెంలో జరుగు రాష్ట్ర సదస్సులో రాజ్యాంగ విలువలు - ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజల హక్కులు, ఇ డబ్ల్యు ఎస్ కు లేని నిబంధన ఓబీసీ లకు ఎందుకు, మహిళా కోటాలో బహుజన కోటా, న్యాయవాద రక్షణ చట్టం అనే నాలుగు అంశాలపై జరుగు సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ హై కోర్టు జడ్జి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి టి చిర ంజీవులు, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్య క్షులు లక్కినేని సత్యనారాయణ, ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షులు సుజాత కె చౌదంటే, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత,కర్ణాటక సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్, సుభాస్ చంద్ర బోస్, డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు లు హారవుతారని తెలిపారు. ఇట్టి సమావేశానికి రాష్ట్ర నలు మూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరా వాలని పిలుపు నిచ్చారు. ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయ కులు చిల్ల రాజేంద్రప్రసాద్, మల్లెల భాస్కర్, హను మకొండ జిల్లా కన్వీనర్ ముచ్చు రాజేందర్, హను మకొండ బార్ కన్వీనర్ పూసపెల్లి శ్రీనివాస్, న్యాయవాదులు సిరబోయిన శ్రీనివాస్, చింత సాంబశివరావు, సూరం నరసింహ, అంబేద్కర్, కవిత, చింత నిఖిల్, శివకుమార్ యాదవ్, ఎగ్గడి సుందర్ రామ్, రమేష్, పూస రవీందర్, రామకృష్ణ, గంధం శివ, అనిల్, రాచకొండ ప్రవీణ్ కుమార్, అక్రమ్, కొంగర సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ ల పరిధి లో జంక్షన్ ల ఏర్పాటు కు చర్యలు చేపట్టండి

- పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి
- పరకాల నియోజక వర్గ పరిధి లో గల డివిజన్ లలో అభివృద్ధి పనుల పై సమీక్ష...
- పూర్తి ఐనఅభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఆదేశం...

**వరంగల్ డిసెంబర్16( సమయం న్యూస్):** పరకాల నియోజక వర్గ పరిధి లోని డివిజన్ లలో జంక్షన్ ల ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల నియోజక వర్గ పరిధి లో గల డివిజన్ లలో (15,16,17) చేపట్టి కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు శానిటేషన్ టౌన్ ప్లానింగ్ తదితర అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశం లో పరకాల శాసన సభ్యులు నగర మేయర్, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ శాసనసభ్యులు మాట్లాడుతూ. ఇంజనీరింగ్ అభివృద్ధి పనులకు సంబంధించి 3 డివిజన్ లలో డ్రైన్ లు, సి సి రోడ్ ల ఏర్పాటు తో పాటు విద్యుత్ స్థంబాల తరలింపు కోసం ఎన్ పి డి సి ఎల్ వారికి కార్పొరేషన్ ఇప్పటికే డబ్బులు చెల్లించడం జరిగినందున వారితో సమన్వయం చేసుకొని తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ వారిని సమన్వయం చేసుకొని రామకృష్ణా పురం, ఏక శిలా జంక్షన్ లను అభివృద్ధి చేయాలని అన్నారు గొర్రె కుంట ప్రాంతం లో అంబేద్కర్ జంక్షన్ కు చెందిన ఆక్రమణలు తొలగించి అవసరం మేరకు భూసేకరణ చేయాలని ఇందుకోసం స్థానికులతో మాట్లాడి జంక్షన్ అభివృద్ధి కోసం ప్రపోజల్ తయారు చేయాలని అన్నారు ఇంజనీరింగ్ అధికారులు మూడు డివిజన్ ల పరిధిలో శంకుస్థాపనలు టెండర్ పూర్తి అయి పనులు పూర్తి అయ్యే దశలో ఉన్నా యని వాటికి వెంటనే ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాల న్నారు. ఎస్ ఈ సత్యనారాయణ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ వెటర్నరీ వైద్యులు డా. గోపాల్ రావు డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య ఎం హెచ్ ఓ డా .రాజేష్ ఈ ఈ లు సంతోష్ బాబు మాధవి లత డి ఈ సతీష్ టి ఎం సి రమేష్ పాల్గొన్నారు.



# చరిత్ర సృష్టించిన కామెరూన్ గ్రీన్!

అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డ్
రూ.25.20 కోట్ల రికార్డ్ ధరకు కొనుగోలు
గ్రీన్‌ను సొంతం చేసుకున్న కోల్‌కతా నైట్‌రైడర్స్
కుర్రాళ్లకు కళ్లుచెదిరే ధర..




పంతొమ్మిదో సీజన్ కోసం అబుధాబీలో నిర్వహించిన ఐపీఎల్ మినీ వేలంలో యువక్రికెటర్లు కళ్లు చెదిరే ధర పలికారు. ఆరంభంలోనే కామెరూన్ గ్రీన్ (రూ.25.20 కోట్లు), మథీశ పథిరన(రూ. 18కోట్లు)లు రికార్డు ధరకు అమ్ముడవ్వగా.. ఆ తర్వాత భారత కుర్రాళ్ల ప్రభంజనం కొనసాగింది. దేశవాళీలో అత్యుత్తమ ప్రదర్శనతో ఫ్రాంచైజీలను ఫిదా చేసిన ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మ అత్యధిక ధర పలికిన అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా అవతరించారు. ఆఖర్లో లియాం లివింగ్‌స్టోన్‌ను రూ.13 కోట్లకు కొనేసింది ఆరెంజ్ ఆర్మీ. దాంతో.. అతడు టాప్-5లో చోటు సంపాదించాడు.

అంచనాలను తలకిందులు చేస్తూ అనామకులకు పట్టంకట్టిన ఐపీఎల్ వేలం ఆద్యంతం ఆసక్తి రేపింది. చేతినిండా డబ్బులతో కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ప్లేయర్లు కామెరూన్ గ్రీన్, మతీశ పథిరనలను పట్టేసింది. దాంతో.. ఆరంభ సీజన్ నుంచి కొనసాగిన విదేశీ క్రికెటర్ల హవా ఈసారి కనిపించింది. అయితే.. ఆ తర్వాత నుంచి భారత యువకెరటాలు భారీ ధరతో వైరలయ్యారు.

నిండా పాతికేళ్లులేని కుర్రాళ్లు అందర్నీ ఆశ్చర్యపరుస్తూ అబుధాబీలో హాట్‌కేకుల్లా అమ్ముడయ్యారు. రూ.30 లక్షల కనీస ధరతో యాక్షన్‌కు వచ్చిన ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మలు ఏకంగా రూ.14.2 కోట్లు కొల్లగొట్టారు. మధ్యప్రదేశ్ పేసర్ మంగేశ్ యాదవ్ ఏకంగా రూ.5.2కోట్లకు అమ్ముడయ్యాడు.

**టాప్ -5లో వీళ్లే**

కామెరూన్ గ్రీన్ - రూ.25.20 కోట్లు, కోల్‌కతా నైట్ రైడర్స్

మథీశ పథిరన - రూ.18 కోట్లు, కోల్‌కతా నైట్ రైడర్స్

కార్తిక్ శర్మ - రూ.14.20 కోట్లు, చెన్నై సూపర్ కింగ్స్

ప్రశాంత్ వీర్ - రూ.14.20 కోట్లు, చెన్నై సూపర్ కింగ్స్

లియాం లివింగ్‌స్టోన్ - రూ.13 కోట్లు, సన్‌రైజర్స్ హైదరాబాద్

కోల్‌కతా నైట్ రైడర్స్ : కామెరూన్ గ్రీన్(రూ.25.20 కోట్లు), మథీశ పథిరన(రూ.18 కోట్లు), ముస్తాఫిజుర్ రెహ్మాన్(రూ.9.20 కోట్లు), ఫిన్ అలెన్(రూ. 2కోట్లు).

సన్‌రైజర్స్ హైదరాబాద్ : లియాం లివింగ్‌స్టోన్ (రూ.13 కోట్లు), జాక్ ఎడ్వర్డ్స్ (రూ.3 కోట్లు), శివం మావి (75 లక్షలు)

చెన్నై సూపర్ కింగ్స్ : ప్రశాంత్ వీర్ (రూ.14.20 కోట్లు), కార్తిక్ శర్మ(రూ.14.20 కోట్లు), రాహుల్ చాహర్ (రూ.5.20 కోట్లు), అకీల్ హెూసేన్( రూ.2కోట్లు), మ్యాట్ హెన్రీ(రూ.2 కోట్లు), మాథ్యూ షార్ట్(రూ.1.50 కోట్లు), సర్ఫరాజ్ ఖాన్ (రూ.75 లక్షలు), జాక్ ఫౌల్క్స్(రూ.75 లక్షలు) అమన్ ఖాన్ (రూ. 40లక్షలు)

ఢిల్లీ క్యాపిటల్స్ : అకీబ్ దార్(రూ.8.40కోట్లు), కైలీ జేమీ-సన్(రూ.2 కోట్లు), బెన్ డకెట్‌ను రూ.2 కోట్ల) పృథ్వీ షా(రూ.75 లక్షలు)

గుజరాత్ టైటాన్స్ : జేసన్ హెూల్డర్(రూ.7 కోట్లు), టామ్ బ్యాంటన్(రూ.2 కోట్లు), అశోక్ శర్మ(రూ.90 లక్షలు) ల్యాక్ వుడ్(రూ.75 లక్షలు), పృథ్వీరాజ్ ఎర్రా(రూ.30లక్షలు).

పంజాబ్ కింగ్స్ : బెన్ ద్వార్షుష్(రూ.4.60 కోట్లు), కూపర్ కొన్నొలీ(రూ.3 కోట్లు), విశాల్ నిషద్(రూ.30 లక్షలు), ప్రవీణ్ దూబే(రూ.30 లక్షలు)

ముంబై ఇండియన్స్ : క్వింటన్ డికాక్(రూ. 1 కోటి), అథర్వ అంకొలేకర్.

లక్నో సూపర్ జెయింట్స్ : జోష్ ఇంగ్లిస్ (రూ.8.50 కోట్లు), ముకుల్ చౌదరీ(రూ.2.6 కోట్లు), అక్షత్ రఘువంశీ(రూ.2.2కోట్లు) అన్రిచ్ నోర్జి(రూ.2కోట్లు), వనిందు హసరంగ(రూ.2 కోట్లు), నమన్ తివారీ(రూ. 1కోటి)

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు : వెంకటేశ్ అయ్యర్ (7.20 కోట్లు), మంగేశ్ యాదవ్(రూ.5.20కోట్లు), జాకబ్ డఫ్ఫీ(రూ.2 కోట్లు), జ ఓర్డాన్ కాక్స్(రూ.75 లక్షలు), వికీ ఒత్స్వాల్(రూ.30 లక్షలు), కనిష్క చౌహన్(రూ.30 లక్షలు), విహాన్ మల్హోత్రా(రూ.30లక్షలు),

రాజస్థాన్ రాయల్స్ : రవి బిష్ణోయ్(రూ. 7.20కోట్లు), విఘ్నేష్ పుతూర్, రవి సింగ్, సుశాంత్ మిశ్రా, కుల్దీప్ సేన్, యశ్ రాజ్ పంజా, ఆడం మిల్నే.

**వీళ్లను కొనలే..**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై భారీ ఆశలు పెట్టుకున్న క్రికెటర్లకు ఊహించని షాకిచ్చాయి ఫ్రాంచైజీలు. గతంలో మ్యాచ్ విజేతలుగా పేరొందిన బెయిర్‌స్టో, డెవాన్ కాన్వే, రహ్మనుల్లా గుర్బాజ్ వంటి హిట్టర్లను కనీస ధరకు కూడా ఎవరూ కొనలేదు. తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్‌ను సైతం వదిలేశారు. ఇక భారత అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో శివం మావి, మహిపాల్ లొమ్‌రోర్, అన్మోల్‌ప్రీత్ సింగ్.. తదితరులు వేలంలో అమ్ముడుపోలేదు.

భారత క్రికెటర్లు : విజయ్ శంకర్, ఆకాశ్ దీప్, సిమర్జిత్ సింగ్, రాజ్ లింబానీ, తుషార్ రహేజా, రుచిత్ అహిర్, సన్వీర్ సింగ్, కమలేష్ నగరకోటి, తనుష్ కొతియాన్, మహిపాల్ లోమ్-రోర్, రాజ్‌వర్ధన్ హంగ్రేకర్, ఈడెన్ టామ్, ఆర్య దేశాయ్, యశ్ ధుల్, అభినవ్ మనోహర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, అభినవ్ తెజ్రన, అథైర్వ తైడే, శివం మావి, కేఎస్ భరత్, దీపక్ హుడా, కుమార్ కార్తికేయ సింగ్, విఘ్నేష్ పుతూర్,

ఆస్ట్రేలియా క్రికెటర్లు : ఫ్రేజర్ మెక్‌గుర్క్, స్పెన్సర్ జాన్సన్.

న్యూజిలాండ్ క్రికెటర్ : డెవాన్ కాన్వే.

ఇంగ్లండ్ క్రికెటర్లు : జానీ బెయిర్‌స్టో, జేమీ స్మిత్, గస్ అట్కిన్సన్.

అఫ్గనిస్థాన్ క్రికెటర్లు : ముజీబ్ రెహ్మాన్, ఫజల్‌హక్ ఫారూకీ, రహ్మనుల్లా గుర్బాజ్.

దక్షిణాఫ్రికా క్రికెటర్లు: గెరాల్డ్ కొయెట్జీ, వియాన్ మల్డర్.



## కోట్లు పలికిన అనామక ఆటగాళ్లు!

ఐపీఎల్ 2026 మినీ వేలంలో అనామక ఆటగాళ్లు అయిన ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన అనామక ఆటగాళ్లుగా నిలిచారు. స్పిన్ ఆల్‌రౌండర్ అయిన ప్రశాంత్ వీర్, వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ అయిన కార్తీక్ శర్మలను చెన్నై సూపర్ కింగ్స్ రూ. 14.20 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. మరో అనామక ఆల్‌రౌండర్ అకీబ్ దార్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ.8.40 కోట్లకు సొంతం చేసుకుంది. కేకేఆర్ తమ వద్ద ఉన్న బలమైన పర్స్‌ను ఉపయోగించి మతీషా పతిరనాను ?18 కోట్లకు దక్కించుకుంది. ఈ శ్రీలంక పేసర్ ఐపీఎల్ వేలంలో అమ్ముడైన శ్రీలంక ఆటగాళ్లలో అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. అన్‌క్యాప్డ్ ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్ యూపీ టీ20 లీగ్, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆకట్టుకున్నాడు, ఏడు మ్యాచ్‌లలో 160 స్ట్రైక్ రేట్‌తో 192 పరుగులు చేసి తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. అతని కనీస ధర కేవలం ?30 లక్షలు ఉన్నప్పటికీ, సీఎస్కే సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో బిడ్డింగ్ యుద్ధంలో గెలిచి అతన్ని 14.20 కోట్లకు సొంతం చేసుకుంది.కార్తీక్ శర్మ కోసం కూడా సీఎస్కే భారీగా ఖర్చు చేసింది, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన హెూరాహెూరీ పోరులో విజయం సాధించింది. ఎస్ఆర్‌హెచ్ బిడ్‌ను 14 కోట్లకు పెంచిన తర్వాత, సీఎస్కే 14.20 కోట్లకు ఒప్పందాన్ని ఖరారు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తీవ్రమైన పోటీ తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ ఆకిబ్ దార్‌ను సొంతం చేసుకుంది. ?30 లక్షల కనీస ధరతో ప్రారంభమైన బిడ్లు వేగంగా పెరిగాయి, చివరికి డీసీ అతన్ని ?8.40 కోట్లకు దక్కించుకుంది. రవి బిష్ణోయ్ - ?7.20 కోట్లు రాజస్థాన్ రాయల్స్ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌ను 7.20 కోట్లకు తీసుకుంది. గతంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో ఉన్న బిష్ణోయ్ ఇప్పుడు తన మూడో ఫ్రాంచైజీ తరపున ఆడబోతున్నాడు, గతంలో పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వెంకటేష్ అయ్యర్‌ను 7 కోట్లకు సంతకం చేసింది. కేకేఆర్ ఆసక్తి చూపినప్పటికీ, వారు 6.80 కోట్ల తర్వాత వెనక్కి తగ్గారు. ముఖ్యంగా, అయ్యర్ గత సీజన్‌లో 23.75 కోట్లు పొందాడు, ఇది వేలంలో అతిపెద్ద ధర తగ్గింపులలో ఒకటి.

## మార్చి 26 నుంచి ఐపీఎల్?!!

2026 ఐపీఎల్ సీజన్‌కు సంబంధించిన షెడ్యూల్ దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చి 26న టోర్నీ ప్రారంభమై మే 31న ఫైనల్‌తో ముగుస్తుందని సమాచారం. ఈ మేరకు క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఇవాళ వచ్చే సీజన్ కోసం ప్లేయర్ల మినీ వేలం అబుదాబీ వేదికగా జరుగుతోంది. ఈ వేలం సందర్భంగా సోమవారం సాయంత్రం ఐపీఎల్ నిర్వాహకులు సమావేశం అయ్యారు. ఈ మీటింగ్?లోనే వచ్చేకు సీజన్‌కు సంబంధించిన తేదీలపై నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే ఓపెనింగ్ మ్యాచ్‌కు బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదిక కానుందని తెలుస్తోంది. ఈ ఏడాది జూన్?లో ఆర్సీబీ విజయోత్సవాల వేళ తొక్కిసలాట జరిగిన నేపథ్యంలో చిన్నస్వామిలో మ్యాచ్‌లు నిర్వహించడం నిషేధించారు. దీంతో వచ్చే ఏడాది ఆర్సీబీ హెూం గ్రౌండ్ మ్యాచ్‌లు ఇంకో స్టేడియానికి తరలించనున్నారని వార్తలు వచ్చాయి. కానీ, చిన్నస్వామి మ్యాచ్?లకు అక్కడి నుంచి తరలించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. అయితే అన్ని భద్రతా చర్యలతో అక్కడ మ్యాచ్?లు నిర్వహించేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ డొమెస్టిక్ టోర్నీ పాకిస్థాన్ సూపర్ లీగ్ కూడా అదే రోజు ప్రారంభం కానుంది. పీఎస్ఎల్ టోర్నీ 2026 మార్చి 26న ప్రారంభం కానుంది. దాదాపు ఐపీఎల్ కూడా అప్పడే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీంతో మరోసారి ఐపీఎల్-పీఎల్?ఎల్ ఒకే విండోలో జరిగేలా కనిపిస్తోంది. గతేడాది కూడా ఈ రెండు టోర్నీలు ఏప్రిల్- మే విండోలోనే జరిగాయి. కానీ ఇప్పుడు ఐపీఎల్ మార్చి 26 డేట్ కన్ఫార్మ్ అయితే- రెండు టోర్నీలు ఒకే రోజు షురూ అవుతాయి. ఇలా జరగడం ఇదే తొలిసారి కానుంది. ఈసారి ఐపీఎల్ సీజన్?కు పలువురు స్టార్ ప్లేయర్లు దూరం కానున్నారు. స్టార్ ఆల్?రౌండర్ ఆండ్రీ రసెల్ ఐపీఎల్?కు ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇకపై అతడు కేకేఆర్ జట్టులో కోచింగ్ స్టాఫ్?లో కనిపించనున్నాడు. అలాగే సౌతాఫ్రికా ప్లేయర్ ఫాఫ్ డూప్లెసిస్, ఆసీస్ స్టార్ గ్లెన్ మ్యాక్స్?వెల్ ఈసారి సీజన్?కు దూరం ఉంటున్నట్లు ప్రకటించారు. కారణాలు ఏంటో చెప్పలేదు. కానీ, రానున్న సీజన్?లో ఆడడం లేదని ఇటీవల సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు.



## రవి బిష్ణోయ్‌ను వదిలేసిన సన్‌రైజర్స్

ఐపీఎల్ 2026 మినీ వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ ఘోర తప్పిదం చేసిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మంగళవారం అబుదాబి వేదికగా జరిగిన ఈ మినీ ఆక్షన్‌లో రూ.25.5 కోట్ల భారీ పర్స్‌తో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒక్క టాప్ ప్లేయర్ కోసం కూడా ప్రయత్నించలేదు. కనీస ధరకు అందుబాటులో ఉన్న ఆటగాళ్లను కూడా కోనుగోలు చేయలేదు. కావ్యమారన్ సారథ్యంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆక్షన్ టీమ్ సైలెంట్‌గా ఉండిపోయింది. అయితే టీమిండియా స్పిన్నర్ రవి బిష్ణోయ్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ తీవ్రంగా ప్రయత్నించి చివర్లో చేతులెత్తేసింది. రవి బిష్ణోయ్‌ను వదిలేసి కావ్య మారన్ పెద్ద తప్పిదం చేసిందని క్రికెట్ విశ్లేషకులు, నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు క్వాలిటీ స్పిన్నర్ అవసరం ఉంది. గతేడాది రాహుల్ చాహర్ తీవ్రంగా నిరాశపర్చడంతో అతన్ని వేలంలోకి వదిలేసిన ఆరెంజ్ ఆర్మీ.. రవి బిష్ణోయ్‌తో అతని స్థానాన్ని భర్తీ చేయాలని ప్రయత్నించింది. కానీ రూ.7 కోట్ల వరకు బిడ్ వేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. రాజస్థాన్ రాయల్స్ రూ.7.20 కోట్లకు బిడ్ వేయడంతో వెనక్కి తగ్గింది.దాంతో రవి బిష్ణోయ్ రాజస్థాన్ రాయల్స్ సొంతమయ్యాడు. అనంతరం అకీబ్ దార్ కోసం ప్రయత్నించిన కావ్య మారన్.. అతని రేటు కూడా పెంచి వదిలేసింది. అనామక ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్ కోసం కూడా సన్‌రైజర్స్ తీవ్రంగా ప్రయత్నించింది. రూ.30 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన అతని ధరను రూ.14.20 కోట్లకు పెంచింది. చివరకు సీఎస్‌కే ఆ ధరకు అతన్ని కొనుగోలు చేసింది. శివాంగ్ కుమార్‌ను రూ.30 లక్షలకే సన్‌రైజర్స్ ఛేజిక్కించుకుంది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్.. 4 టీ20లు ఆడి 4 వికెట్లు మాత్రమే తీసాడు. ఈ ప్లేయర్ తక్కువ ధరకు దక్కడంపై సన్‌రైజర్స్ ఆక్షన్ టీమ్ సంబరాలు చేసుకుంది. తద్వారా ఈ ప్లేయర్ సన్‌రైజర్స్ ఆక్షన్ ప్రణాళికలో ఉన్నట్లు అర్థమైంది. పూర్తిగా దేశవాళీ ఆటగాళ్లపై ఫోకస్ పెట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ సలీల్ అరోరాకు మాత్రమే రూ.1.50కోట్లు ఖర్చు చేసింది. మిగతా ఆటగాళ్లందర్నీ రూ.30 లక్షల కనీస ధరకు చేజిక్కించుకుంది. పూర్తిగా అనామక ఆటగాళ్లను కొనుగోలు చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పర్స్‌లో డబ్బులు మిగిలించుకొని ఏం చేస్తారని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.



## అండర్ 19 ఆసియా కప్ టోర్నీలో యువ భారత్ జోరు

*315 పరుగుల భారీ తేడాతో భారత జట్టు గెలుపు.. హ్యాట్రిక్ విక్టరీని ఖాతాలో వేసుకున్న భారత్..*

అండర్ 19 ఆసియా కప్ 2025 టోర్నీలో యువ భారత్ జోరు కొనసాగుతోంది. దుబాయ్ వేదికగా మంగళవారం జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆయుష్ మాత్రే సారథ్యంలోని భారత జట్టు 315 పరుగుల భారీ తేడాతో మలేషియాను చిత్తు చేసింది. ఈ గెలుపుతో హ్యాట్రిక్ విక్టరీని ఖాతాలో వేసుకున్న భారత్.. గ్రూప్-ఏలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 408 పరుగుల భారీ స్కోరు చేసింది. అభిజ్ఞాన్ కుందు(125 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లతో 209 నాటౌట్) అజేయ డబుల్ సెంచరీతో చెలరేగగా.. వైభవ్ సూర్యవంశీ(26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. మలేషియా బౌలర్లలో ముహమ్మద్ అక్రమ్(5/89) ఐదు వికెట్లు తీయగా.. సత్నకుమారన్, కృష్ణమూర్తి చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం మలేసియా 32.1 ఓవర్లలో 93 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. భారత బౌలర్లలో దీపేష్ దేవంద్రడన్(5/22) ఐదు వికెట్ల ఘనతను అందుకోగా.. ఉధవ్ మోహన్ రెండు వికెట్లు తీసాడు. క్రిషన్ సింగ్, ఖిలన్ పటేల్, కానిష్క్ చౌహన్ చెరో వికెట్ తీసారు.గ్రూప్-ఏ నుంచి భారత్, పాకిస్థాన్ సెమీఫైనల్ చేరాయి. గ్రూప్-బీలో రెండో స్థానంలో నిలిచే జట్టుతో భారత్ శుక్రవారం తొలి సెమీఫైనల్ ఆడనుంది. గ్రూప్-బీ టాపర్‌తో పాకిస్థాన్ రెండో సెమీఫైనల్లో తలపడనుంది. పాకిస్థాన్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఇరు జట్లు ఫైనల్ చేరితే మరోసారి తలపడనున్నాయి.

# నా పెళ్లిపై అసత్య ప్రచారలెందుకు?

## నటి మెహరిన్ ఘాటు వ్యాఖ్యలు

తన పెళ్లి వార్తలపై అసత్య కథనాలపై నటి మెహరిన్ తీవ్రంగా స్పందించారు. తన పెళ్లంటూ ఆర్టికల్ రాసిన ఓ మీడియా సంస్థపై నటి మెహరీన్ అసహనం వ్యక్తంచేశారు. గత రెండేళ్లుగా ఇలాంటి వ్యవహారాలపై మౌనంగా ఉన్నా, ఇప్పుడు మాట్లాడక తప్పడం లేదన్నారు. నేను ఎవరినీ వివాహం చేసుకోలేదు. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ప్రపంచానికి చెబుతా.. అంతేగానీ తన పెళ్లి గురించి వదంతులు వ్యాప్తి చేయొద్దని కోరారు. హరియాణాకు చెందిన భవ్యా బిష్ణోయ్‌తో మెహరీన్ నిశ్చితార్థం జరిగినా అనివార్య కారణాల వల్ల పెళ్లి రద్దు అయింది. 2022లో వచ్చిన 'ఎఫ్ 3' తర్వాత ఆమె నటించిన తెలుగు సినిమా 'స్పార్క్'. కోలీవుడ్‌లోనూ ఒక్క సినిమాలోనే (ఇంద్ర) నటించారు. ప్రస్తుతం కన్నడలో ఓ చిత్రం చేస్తున్నారు. కెరీర్‌లో గ్యాప్‌పై ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. గ్యాప్ కావాలని తీసుకోలేదని, 'ఎఫ్ 3' తర్వాత చేసిన 'సుల్తాన్ ఆఫ్ ఢిల్లీ' వెబ్‌సిరీస్ కోసం ఎక్కువ సమయం కేటాయించానని తెలిపారు.






# ఓజీ విజయంతో పవన్ ఖుషీ

## డైరెక్టర్ సుజిత్‌కు కారు బహుకరణ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు చాలా రోజుల తర్వాత బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. చాలా రోజుల తర్వాత పవన్‌కి ఓజీ రూపంలో బ్లాక్ బస్టర్ రావడంతో ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. అయితే 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ విజయాన్ని సాధించిన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం.. నటుడు పవన్ కళ్యాణ్ చిత్ర దర్శకుడు సుజిత్ కు అద్భుతమైన బహుమతిని అందించారు. 'ఓజీ' సాధించిన అద్భుత విజయానికి సంతోషించిన పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజిత్‌కు లగ్జరీ కారు ని బహుమతిగా ఇచ్చారు. ప్రముఖ కార్ల కంపెనీ లాండ్ రోవర్‌కి చెందిన రేంజ్ రోవర్ లగ్జరీ కారుని సుజిత్‌కి గిఫ్ట్‌గా ఇచ్చాడు. కాగా ఈ విషయాన్ని సుజిత్ ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. నేను అందుకున్న బహుమతుల్లో ఇది అత్యుత్తమమైనది. మాటల్లో చెప్పలేనంత ఆనందంగా, కృతజ్ఞతతో నిండిపోయాను. నా అత్యంత ప్రియమైన ఓజీ, కళ్యాణ్ గారి నుండి లభించిన ఈ ప్రేమ, ప్రోత్సాహం నాకు అన్నిటికంటే ముఖ్యం. చిన్ననాటి నుంచి ఆయన అభిమానిగా మొదలై ఈ ప్రత్యేక క్షణం వరకు? ఇది నిజంగా అద్భుతం. జీవితంలో ఎప్పటికీ ఆయనకు రుణపడి ఉంటాను'. అంటూ సుజిత్ రాసుకోచ్చాడు.

# రౌడీ జనార్ధన్‌గా వస్తోన్న విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రవికిరణ్ కోల దర్శకత్వంలో 'రౌడీ జనార్దన్' పేరుతో ఓ చిత్రం రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. కీర్తి సురేశ్ కథానాయిక. ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న సంగతి తెలిసిందే. ఈనెల 18న దిల్‌రాజు పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే దీనికి సంబంధించి విజయ్ డబ్బింగ్ పూర్తి చేసినట్లు తెలిసింది. ఇది కోనసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతోంది. దీంట్లో ఓ అందమైన ప్రేమకథ మిళితమై ఉంటుంది. విజయ్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త లుక్‌లో అలరించనున్నారు.






# శివ రాజ్‌కుమార్, ఉపేంద్రల మల్టీస్టారర్ చిత్రం '45'.

కన్నడ అగ్ర నటులు శివ రాజ్‌కుమార్, ఉపేంద్ర ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న మల్టీస్టారర్ చిత్రం '45'. ఈ సినిమా డిసెంబరు 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, ఉపేంద్రతో పాటు రాజ్ బి. శెట్టి కూడా ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. సినిమా విభిన్నమైన కథాంశంతో, ముఖ్యంగా వీఎఫ్ఎక్స్ కు అధిక ప్రాధాన్యం ఇస్తూ రూపొందినట్టు స్పష్టమవుతోంది. ఉపేంద్ర తన గత చిత్రాల మాదిరిగానే ఇందులోనూ ఒక డిఫరెంట్, ఛాలెంజింగ్ రోల్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ చిత్రం డిసెంబరు 25న క్రిస్మస్ కానుకగా విడుదల కానుండగా తెలుగు ప్రేక్షకుల కోసం ఈ చిత్రాన్ని వారం ఆలస్యంగా, జనవరి 1న కొత్త సంవత్సరం కానుకగా విడుదల చేయనున్నారు.

# అమెజాన్‌లోకి రష్మిక థామా మూవీ

మ్యాడ్ డాక్ ఫిలిమ్స్ తెరకెక్కించిన హార్రర్ మూవీస్‌కు సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఇదే జోనర్‌లో రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా కాంబోలో దీపావళి సీజన్‌లో ఎంట్రీ ఇచ్చిన బాలీవుడ్ చిత్రం థామా . మ్యాడ్‌డాక్ హార్రర్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం థియేటర్లలో విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. తెలుగులో కూడా డబ్బింగ్ అయిన ఈ చిత్రానికి యావరేజ్ టాక్ వచ్చింది. ఆ తర్వాత థామా పాపులర్ ఓటీటీ ఎ÷-లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలో ఇటీవలే రెంటల్ బేసిస్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఈ చిత్రాన్ని ఇక ఉచితంగా చూసేయొచ్చు. థామా అమెజాన్ సబ్ స్క్రైబర్లకు ఉచితంగా అందుబాటులో ఉంది. హిందీ, తెలుగు ఆడియోతోపాటు ఇంగ్లీష్ సబ్ టైటిల్స్ తో వీక్షించవచ్చు. ఆదిత్య సర్పోట్‌దర్ డైరెక్టర్ చేసిన ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్ధిఖీ, పరేశ్ రావల్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. సచిన్-జిగర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించారు. మలైకా అరోరా, నోరా ఫతేహి, వరుణ్ ధవన్ కామియో రోల్స్‌లో నటించారు.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**